నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

'నవతెలంగాణ క్యాలెండర్' ఆవిష్కరణ

నవతెలంగాణ-గీసుకొండ



మండల కేంద్రంలోని మనుగొండ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డిలు 'నవతెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ 'నవతెలంగాణ' ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్, కూసం రమేష్, మాదాసి రాంబాబు, గోనె కుమారస్వామి, మనుగొండ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజు, చాపర్తి కనకయ్య, మర్రి క్రాంతి, కొమ్ముమల్ల స్వామి, కందికొండ రాజు, కునమల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధికారిక డీలర్లే రేషన్ దుకాణాలు నడిపించాలి

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్

నవతెలంగాణ-వరంగల్



అధికారిక డీలర్లు రేషన్ దుకాణాలను నడిపించాలని వరంగల్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13మంది తహశీల్దార్‌తో పాటు, ఏసీఎస్ ఓడీటీసీఎస్, యుడీఆర్‌ఐలను, 13 బృందాలుగా చేసి ప్రతీ రేషన్ షాపును తనిఖీ చేయాలన్నారు. ఈ పాస్ యంత్రంలో పేర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్, దుకాణం వివరాలు పౌరసరఫరాల అధికారి తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్ చరవాణి సంఖ్యలో నమోదై ఉండాలని, బోర్డుని 1967 సంఖ్య స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలని, ఆథరైజ్డ్ కాపీని, ధరల పట్టిక ప్రదర్శించి తూకానికి సంబం ధించి లీగల్ మెట్రాలజీ స్టాంపు ఉండ వలసిందిగా కోరారు.

శ్రీ చెన్నకేశవ స్వామి జాతరలో ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మండల పరిధిలోని లింగగిరిలో కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికార ప్రముఖులు పాల్గొన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయన తనయుడు పాల్గొని స్వామి వారికి అన్ని తామై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను స్వామివారిసేవతో ఘనంగా స త్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు నియోజకవర్గ ప్రజలంతా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో అభివద్ధి పథంలో నడవాలని ప్రజలపై, రాష్ట్ర ప్రభుత్వంపై చెన్నకేశవస్వామి ఆశీస్సులు ఉండాలన్నారు.

లింగగిరిలో ఎడ్ల బండి యాత్ర

భోగి పండుగ పురస్కరించుకొని లింగగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా రైతులు ఎడ్ల బండితో సోమవారం గుడి చుట్టూ తిరిగారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, మంద యాకయ్య గౌడ్, మంచాల సదయ్య, నన్నే బోయిన రమేష్, సర్పంచ్‌లు సిద్ధన రమేష్, తొప్పెట రమేష్, తూటి పావనిరమేష్, పార్వతమ్మ, మాదారపు భాస్కర్, శ్రావణ్, బండి హరీష్, ఆలయ కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక

నవతెలంగాణ-చెన్నారావుపేట



తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గుల పోటీల ప్రతీకలు అని జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కందికృష్ణ చైతన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి తన సొంత ఖర్చులతో బహుమతులను అందజేశారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

యువత అన్ని రంగాల్లో రాణించాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి.భాషమియా అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపల్లిలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని డివిజన్ కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం వీర్ గాథా 3.0 కార్యక్రమంలో ఎంపికైన కాసాని కీర్తి ప్రసన్నను గ్రామ పెద్దలందరితో కలిసి కలామ్స్ ఫౌండేషన్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మానస శ్రీధర్ రెడ్డి, అందే వెంకటేశ్వర్లు,వట్టే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పులి దేవేందర్, పులి హరీష్,బొబ్బల నర్సారెడ్డి, పెల్లి ప్రభాకర్, బల్గూరి మహేందర్ రెడ్డి,రుద్రు రాజు, సమ్మెట బిక్షపతి, నల్లగొప్పుల రమేష్, అందే వెంకటరాములు, లికలామ్స్ ఫౌండేషన్ సభ్యులు ఊడుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామంలోని తెలంగాణ అంబేద్కర్‌యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట జోనల్‌స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్టులకు వడ్లకొండ గ్రామ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, ఎంపీటీసీ అత్తి రేవతి లు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు వల్లందాసు చిన్నరంగయ్య, అధ్యక్షుడు నరకుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు వల్లందాసు రాజేంద్రప్రసాద్ తదితరులు యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, దాతలు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-గీసుకొండ




క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమి పునాదితోనే విజయాలు దరిచేరుతాయని ఎంపీపీ భీమగాని సౌజన్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్లో మండల యూత్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కబడ్డీ విజేత బొడ్డు చింతలపల్లి, వాలీబాల్ విజేత కరీంబాద్ జట్లకు కాంగ్రెస్ నాయకుల అల్లం బాలకిషోర్‌రెడ్డితో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం బాలకిశోర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యం, మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. పోటీలకు దాతలుగా ముందుకొచ్చిన కొమ్ము శ్రీకాంత్, మైదంసెట్టి సాంబయ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, నాయకులు కూసం రమేష్, నాగరాజు మర్రి క్రాంతి, నరేష్, కునమల్ల అనిల్ ఇతరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ఎల్బీనగర్ లో వాసవి క్లబ్, వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ పోటీల్లో గెలుపొందిన విజేతల కు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యు లు సోమ జయశంకర్, నూతన్, పూర్ణచందర్, విజయ్, కరుణాకర్, సత్యం, రాజేందర్, మురళీకృష్ణ, రజినీష్, రాజేందర్, రామారావు, సాయి, సతీష్, బిక్షపతి, రతన పాల్గొన్నారు.



బీఆర్ఎస్ విధానాలను అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు
- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల అవలంభించిన విధానాలను అనుసరిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి అన్నారు. కాజీపేట మండల కమిటీ సమావేశం మడికొండలోని ఎంఎస్‌నగర్‌లో మండల కమిటీ సభ్యులు సంటి రవి అధ్యక్షత మంగళవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా చక్రపాణి హాజరై మాట్లాడుదారు. నేడు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు అవలంభించిన కార్పొరేట్, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అనుకూల విధానాలను అవలంభిస్తుందన్నారు. దీనికి నిదర్శనం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ఇండ్లను పోలీసులచే కూల్చడం కాల్చడం లాంటి చర్యలకు ఒడిగట్టరని, బుల్డోజర్లను పెట్టి నిమిషాల్లో కూల్చి వేశారన్నారు. ఏళ్లతరబడి ఉంటున్న వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బలవంతంగా కూల్చడం, కాల్చడమే అమానుషమైన చర్యన్నారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రజలను మభ్యపెట్టారు, రెండవసారి అధికారం చేపట్టి ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చకపోగా ధరలను పెంచి పేద ప్రజలపై మరింత భారం మోపిందన్నారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారుతుండగా కార్పొరేట్ సంస్థలకు రాయితీ కల్పిస్తూ, ప్రజల సొమ్మును యజ్ఞాలు, యాగాలకు యథేచ్ఛగా ఖర్చు చేస్తూ, ప్రజా సంక్షేమ బడ్జెట్ లను వేరే ప్రాజెక్టులకు మళ్లిస్తూ పేద ప్రజలను మరింత అప్పుల్లో ముంచిందనిన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు, సొంత స్థలం ఉంటే రూ.5 లక్షలు ఇస్తామని ఆరు గ్యారంటీల వాగ్దానం చేసిందన్నారు. ఇంటిస్థలం లేని పేద ప్రజలు ప్రభుత్వ ఉపయోగంలోలేని శిఖం భూములు ఆక్రమించుకొన్నారని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే బలవంతంగా వాటిని కాల్చడం కూల్చి ఆర్థికంగా అపార నష్టాన్ని కలిగిస్తుందన్నారు.

ఇంటిస్థలం లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లకు ఇచ్చే రూ.5 లక్షల పథకం ఎలా వర్తిస్తాయని, ఉపయోగంలో లేని చెరువు శిఖం భూములను రెవెన్యూ భూములుగా మార్చి, ప్రభుత్వ భూములుగా పరిగణించి ఇళ్ళ స్థలం లేనటువంటి పేద ప్రజలందరికీ ఇంటి పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో న్యూ శాంపేటలోని కందుల బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 579, 599 గల ప్రభుత్వ భూమిలో ఒక సంవత్సర కాలంగా ఇంటిస్థలం లేనటు వంటి పేద ప్రజలు పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగుసార్లు గుడసెలను తొలగించడం తిరిగి ప్రజలు వేసుకోవడం జరిగిందన్నారు. 2023 జనవరి 30న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గుడిసెలను దగ్ధం చేశారని, సుబేదారి పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చినా నేటికి దోషులను గుర్తించలేదని, ఇప్పటికైనా వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆభూమికి హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేసి రక్షించాలని, ఇల్లు లేని పేద ప్రజలకు పట్టాలిచ్చి ఇల్లు నిర్మించాలన్నారు. మండలంలోని చెరువుల్లో డ్రైనేజీ నీళ్లకలవడంతోనీళ్లు కలుషితమై పశువులు తాగడానికి వీలుకాకుండా, చేపల పెంపకానికి పనికి రాకుండా, రైతుల పంటపొలాలకు ఉపయోగపడకుండా బోరుబావుల్లోకి మురికి నీరు ఊరుతూ ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, చెరువులను రక్షించి నీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్, ఎండి అలీ,పోతర బోయిన సర్వయ్య, ఓరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుకొండ





పార్టీలకు అతీతంగా కార్యకర్తలు గ్రామాల అభివద్ధికి సహకరించి అభివద్ధిలో పాలుపంచుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగాదేవిపల్లిలో అల్లం జోజీరెడ్డి జ్ఞాపకార్థంగా తన కుమారుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి రూ.15లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఆర్చి నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గోనె మల్లారెడ్డి అధ్యక్ష ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అల్లం బాలకిషోర్ రెడ్డి లాంటి గొప్ప మనసున్నవ్యక్తులు ఉండడం అరుదని అలాంటి వ్యక్తిమండలంలో ఉండడం గీసుగొండ ప్రజలు చేసుకున్న అదష్టమని అల్లం కిషోర్ రెడ్డిని కొనియాడారు. అభివృద్ధికి సహకరించే ప్రతి కార్యకర్తను ప్రోత్సహించే బాధ్యత నాదని ఎవరు అధైర్య పడద్దని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలుపోవటంలో సహజమని, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు స్కీముల అమలే విధంగా చూస్తానని ఆయన హామీఇచ్చారు. ఆదర్శ గ్రామాలుగా రాష్ట్రస్థాయిలో కీర్తిని సంపాదించుకున్న గంగదేవిపల్లి మరియాపురం గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా చేసుకోవడానికి మీరు చేసుకున్న ప్రణాళిక విధి విధానాలను ఇతర గ్రామాల కూడా వివరించి వాటిని కూడా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని ప్రజాప్రతినిధులను కోరారు, కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్,మండల నాయకులు,కూసం రమేష్, మాదాసి రాంబాబు, గోనె కుమారస్వామి, మనుగొండ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజు, చాపర్తి కనకయ్య, మర్రి క్రాంతి, కొమ్ముమల్ల స్వామి, కందికొండ రాజు,కునమల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ పనుల్లో వేగం పెంచాలి ...

మండలంలోని మనుగొండ నుండి నాగయ్యపల్లెకు వెళ్లే దారిలో వాన కాలంలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించి సంబంధిత అధికారులను రోడ్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అగ్రం పహాడ్ సమ్మక్క సారక్క జాతరకు వెళ్లే భక్తులకు అసౌకర్యం లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు.

దూడల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి గ్రామం లోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆలయ అర్చకులు పూలకుంభంతో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, దూడల మల్లన్న ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్ ఘటనపై విచారణ చేపడతాం

- బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర
- 'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల నవ తెలంగాణ పత్రికలో 'మ్యాన్ హోల్స్ మూతలుమాయం' అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణి బలి' అనే శీర్షిక వెలువడడంతో జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, బల్దియా ఏసీ ప్రవీణ్ చంద్ర స్పందించారు. మ్యాన్ హోల్ ఘటన పై సమగ్ర విచారణ నిర్వహించనున్నట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆదివారం కీర్తినగర్ రహదారి మ్యాన్‌హోల్‌లో పడివ్యక్తి మరణించడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేసిన ఎస్ఈ కమీషనర్ ఆదేశం మేరకు మ్యాన్ హోల్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు. అమృత్‌పథకం కింద పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా మిషన్ భగీరథ పథకంలో భాగంగా బల్దియా పరిధిలోని 66 డివిజన్‌ల వ్యాప్తంగా పైపు లైన్లు, రిజర్వాయర్‌ల నిర్మాణం చేపట్టడంతో పాటు వాల్వ్ ఛాంబర్‌ల మీద (మ్యాన్‌హోల్స్)మూతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

రోడ్లపై పైపులైన్లు వేయడం, నిర్మాణ పనులు చేపట్టే క్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా సమర్థవంతంగా నిర్వహించుటకు ముందస్తుగా జాగ్రత్తలు పాటిస్తూ, హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని జీడబ్ల్యు ఎంసీ ద్వారా ప్రజారోగ్య విభాగానికి కోరడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నా ఆలయ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపనపల్లి శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయకున్న కాంగ్రెస్ నాయకులు తమ ఇష్టారాజ్యంగా ఆలయ కమిటీ బ్యానర్లు వెలిశాయి.దీనిపై మండలం లో చర్చనీయాంశమైంది. స్థానిక కాంగ్రెస్ లీడర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ గుడి ఆవరణలో ఇష్టానుసారంగా బ్యానర్లను ఏర్పాటు చేయడం విడ్డూరమని స్థానిక ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ ముందు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారి లీడర్లనే కమిటీ ఏర్పాటు చేసుకుంటారు. అయితే జాతర మంగళవారంతో ముగియనున్నప్పటికీ ఇప్పటివరకు కమిటీ నియామకంపై ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ తమకు తామే కమిటీ అధ్యక్షులమని బ్యానర్లు ఏర్పాటు చేసుకోవడంతో వివిధ పార్టీల నాయకులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై ఈవో రత్నాకర్ రెడ్డిని వివరణ కోరగా కమిటీ నియామకంపై ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, ప్రస్తుతం కమిటీని ఏర్పాటు చేయలేదని వివరణ ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్ పరిధిలోని గుగులోత్ తండాకు చెందిన మూడు నరసింహ అనారోగ్యంతో ఉదయశ్రీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధితుడిని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చందు, యువ నాయకుడు బద్రితోపాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని దౌలత్‌నగర్‌కు చెందిన మాలోతు సర్దార్ తల్లి మాలోతు శాంత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న నేపథ్యం లో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి సిరిసి ల్ల రాజయ్య, డాక్టర్ కాళీ ప్రసాద్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

20లోపు గురుకులాలకు దరఖాస్తు చేసుకోవాలి


నవతెలంగాణ-పర్వతగిరి

ఉమ్మడి గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకై ఈ నెల 20 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని వరంగల్ జిల్లా సమన్వయ అధికారి ఆర్. సమ్మయ్య తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2023-24లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 11ఆదివారం ఉద యం 11 గంటల నుంచి మ ధ్యాహ్నం 1గంట వరకు నిర్వ హించబడుతుందని. ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు పట్టణంలో ఈ నెల 18 వరకు జరుగు రాష్ట్ర స్థాయి అండర్-14 విభాగంలో సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సయ్యద్ రేష్మ, 7వ తరగతి చదువుతున్న సయ్యద్ అమీర్‌లు ఎంపికైనట్లు హెచ్‌ఎం అల్లం మాధవి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం అల్లం మాధవి, పిఈ టి జట్టి రాజేశ్వర్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ రాజేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.



భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



మంగళవారం గీసుకొండ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొని మనుగొండ నుండి నాగయ్య పల్లి మీదుగా మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ రోడ్డును పరిశీలిస్తూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అత్మకూర్ మండలంలోని అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్నారు. అనంతరం అగ్రంపహాడ్ లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల చుట్టూ ఫినిషింగ్ ను పరిశీలించారు. గద్దెల సమీపంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, రోడ్లు ఇతరమౌలిక వసతులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని త్వరగా అభివద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈవో శేషగిరి తదితరులు ఉన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన రైతు రక్షణ సమితి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం తెలంగాణ రైతు రక్షణసమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరిరావుతో కలిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగెభాస్కర్, సమితి రాష్ట్ర నాయకులు ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మంత్రికి వివరించారు. 'రైతుబంధు'తో పాటు వివిధ విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయంపై తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులపక్షపాతిగా ఉంటుందని, రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రావు, ఆసమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, వివిధ జిల్లాల అధ్యక్షులు రాఘవేంద్రరెడ్డి, యాదవ్‌గౌడ్, రామలింగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత క్యాంపెయిన్

- రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల పిలుపు
- జనవరి 19న జిల్లా సదస్సు, 26న ట్రాక్టర్ ర్యాలీ
- 27 నుండి ఫిబ్రవరి 15 వరకు ఇంటింటా ప్రచారం
- ఫిబ్రవరి 16న సమ్మె



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆల్ ఇండియా కమిటీలు పిలుపునిచ్చాయి. అఖిల భారత క్యాంపెన్ జయప్రదం చేయడం కోసం మంగళవారం రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో రైతు, వ్యవసాయ, సీఐటీయూ సంఘాల సంయుక్త సమావేశం సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్యలు మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్లలో దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేరే విధంగా మోడీ పరిపాలన ఉందని సమావేశంలో అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించి రోజుకు రూ.600లు చొప్పున 200 వందల రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రైతు ఉద్యమం జరిగిన సందర్భంలో చట్టాలను వెనక్కి తీసుకునే విధంగా మోడీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు .బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజల హక్కులను కాలరాసిందని మోడీ దుర్మార్గపు పాలన ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం సిఐటియు ఏఐకేఎస్ ఏఐఏడబ్ల్యూ సంఘాలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ లు పాల్గొన్నారు.

జోగంపల్లి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డిని జోగంపల్లి శివారులోని మినీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవ నిర్వ హణ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని జోగంపల్లి మినీజాతర ప్రాంతంలో మంగళవారం పెద్దకోడేపాక, జోగంపల్లి, మైలారం గ్రామపెద్దలు జాతర ఉత్సవ నిర్వహణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దూదిపాల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా చల్లా నరసింహారెడ్డి, చెక్క రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా ముల్కనూరి నరసయ్య, కోశాధికారిగా అమ్మ అశోక్, సహాయ కోశాధికారిగా మంద సదానందం, ముఖ్య సలహాదారులుగా తడుక రవి, కార్యవర్గ సభ్యులుగా బజ్జూరి రాజేందర్, బుస్స కొమురయ్య, రాజోజు నరహరి, కొగిల ఆనందం, నూనె కిరణ్, జక్కుల పాణి, బొద్దుల మొగిలి, మాడిపల్లి సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సహకారంతో జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-కాజీపేట



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కాజీపేట ఎలక్ట్రికల్ లోకోషెడ్ డిఈఈ ప్రశాంత కృష్ణసాయి, డిజిల్ లోకో షెడ్ డిఎంఈ స్వరాజ్ కుమార్ అన్నారు, సౌత్ సెంట్రల్ ర్యైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కాజీపేట అధ్వర్యంలో నిర్వహిస్తున్న సికింద్రాబాద్ డివిజనల్ స్థాయి క్రీడల పోటీలకు ముఖ్య అతిథులుగా రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంత కృష్ణసాయి, వైస్‌చైర్మన్ డిజిల్ లోకో షెడ్ డిఎంఈ స్వరాజ్‌కుమార్ హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, రాజేశ్వరరావు, సభ్యులు ధరావత్ రఘు, ప్రశాంత్, ప్రవీణ్, సుంచు ప్రశాంత్‌కుమార్, రవి కుమార్, ఆర్గనైజర్లు సునీల్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని బిఆర్ఎస్ నాయకుడు దాసి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యూత్ సభ్యులకు శ్రవణ్ కుమార్ వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. టోర్నమెంట్లో ప్రథమ బహుమతి పొందిన మహేష్ టీంకు రూ.3వేల పురస్కారం, ద్వితీయ స్థానం సాధించిన బైరి ప్రవీణ్ టీంకు రూ.2వేలు, తతీయ స్థానం సాధించిన కలవాలా శ్యామాజీ టీంకు రూ.1,000లు నగదును అందించారు.

ఆత్మకూర్ జర్నలిస్టు నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల నూతన జర్నలిస్టు కార్యవర్గం ఎన్నిక జి ఎస్ ఆర్‌గార్డెన్‌లో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జర్నలిస్ట్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొండబత్తుల వేణుగోపాల్, వరుసగా రెండవసారి అధ్యక్షులుగా సముద్రాల విజేందర్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కందకట్ల రాము, ఉపాధ్యక్షులుగా ముదిగిరి ఓదెలు, కోశాధికారిగా సయ్యద్ వలి ,సంయుక్త కార్యదర్శిగా సముద్రాల సురేష్, కార్యవర్గ సభ్యులుగా గోల్కొండ వెంకన్న, పత్తిపాక చంద్రశేఖర్, బూర సతీష్, వెల్దే లక్ష్మణ్, బొడ్డు రాజేందర్, అర్షం మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని పెంచికలపేటకు చెందిన బిట్ల అనిల్ తండ్రి సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి చిన్ననాటి స్నేహితులు అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అర్షం బాల చందర్, పత్తిపాక చంద్రశేఖర్,కొలగాని నరేష్, ఉప్పుగళ్ల రాజు,అర్షం కిరణ్ కుమార్, అర్షం బాబు, తదితరులు మిత్రులు పాల్గొన్నారు.

ఐలోని మల్లన్న సన్నిధికి పోటెత్తిన భక్తజనం

- ఆకట్టుకున్న రథోత్సవం, బండ్ల ప్రదర్శనలు
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు







నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు అతి వైభవంగా సాగుతున్నాయి. శివసత్తుల పూనకాలు, ఒగ్గు పూజారుల డోలు వాయిద్యాలు డమరుక నాదాల మధ్య శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రమైంది. సంక్రాంత్రిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకుని భక్తి పారవశ్యంతోతన్మయత్వం చెందారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలనునెత్తిన పెట్టుకొని శివసత్తులతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. దేవాలయం తోరణాలతో పాటు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ వెలుగులతో కాంతులిస్తూ సుందరంగా గోచరిస్తుంది. భక్తుల రాకతో ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్నాలు, బోనాలతో కళకళలాడుతుంది. ఐనవోలు మల్లన్న దం డాలు నన్నేలు నా తండ్రి దండాలు.. గండాలు తీరితే గండ దీపం పెడతాం... కోరికలు తీరితే కోడెలను కడతాం.. పంటలు పండితే పట్నాలు వేస్తామంటూ ఐనవోలు జాతర ఉత్సవాల్లో శివసత్తులు భక్తులభక్తి పారవశ్య పూనకాలు హోరెత్తాయి. తరలివచ్చిన అశేషభక్త జనులచే కిక్కిరిసి పోయింది. సంక్రాంతి పర్వదినాన స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. కాగా స్వామివారిని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు, అధికారులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం, ప్రభబండ్ల ప్రదర్శన...

స్వామివారి బ్రహ్మోత్సవాలు రథోత్సవం, ప్రబ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోమవారం రాత్రి అట్టహాసంగా సాగింది. చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు ఎడ్లను ముస్తాబు చేసి బండిని అందంగా అలంకరించుకొని జనరేటర్ సౌండ్ సిస్టం విద్యుత్ దీపాలతో జాతరకు వచ్చాయి. జాతరలో మరోఘట్టం షిడేరథం ఊరేగింపు ప్రదర్శన వంశపారంపర్యంగా మార్నేని వంశస్తుల ఇంటి నుంచి ఈ రథం వచ్చిన తర్వాతే గ్రామస్తులు బండ్లు ఆలయం చుట్టూ తిరుగుతాయి. ఇది తరతరాలుగా ఆచారంగా వస్తుంది. షిండే రథాన్ని డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రథం ప్రభ బండ్లు ముందు బాగాన భక్తుల నత్యాలు, భజన కీర్తనలు మల్లన్న నామస్మరణ మధ్య ఆలయం చుట్టూ తిరిగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

మకర సంక్రాంతి పూజలు

మకర సంక్రాంతి పురస్కరించుకొని సోమవారం ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు, పూజారులు ప్రత్యేక పూజలు అర్చనలు గావించారు. మహాన్యాసపూర్వక, పూర్వ ఏకాదశకు రుద్రాభిషేకాలు, మహా నివేదన మంత్రపుష్పం వంటి విశిష్ట పూజ కార్యక్రమాలునిర్వహించారు. ఈనెల 13 న ప్రారంభమైన ఈ జాతర మహోత్సవాలు జానపదుల భక్తి విశ్వాసాలకు సమున్నత సూచిక ఐనవోలు మల్లన్న వేడుకగా చెప్పవచ్చు.

రంగురంగుల పూలతో పెద్ద బండి అలంకరణ

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు మల్లన్న దర్శించుకోవడానికి సోమవారం ఉదయం నుండి భక్తులు తాకిడి ఎక్కువైంది. రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి భక్తులు మల్లన్న దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 16శాఖలతో కూడిన అధికారులు భక్తులకు సేవలను అందిస్తున్నట్లు ఈవోఅద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరలో ముఖ్యమైన ఘట్టం మార్నేని వంశస్తుల బండి రంగురంగుల పూలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. డబ్బు చప్పులు, డీజేపాటలతో హనుమాన్ గుడి నుండి రాత్రి 9 గంటలకు మార్నేని ఇంటి వద్ద నుండి రంగురంగుల పూలతో అలంకరించిన రథాన్ని వీధుల్లో ఊరేగిస్తూ ఆలయ ప్రాంగానికి చేరుకుంది. ఈ పెద్దబండి ఊరేగింపులో డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు వంశస్థులు పాల్గొన్నారు.

ఈ ఊరేగింపు చూడడానికి సోమవారం రాత్రి చుటు ప్రక్కల ప్రాంతాల నుండి యువకులు పెద్ద ఎత్తున చేరుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మండలం ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో తొలుత కమిటీ నిర్ణయించిన మేరకు వీఐపీలు ఎవరైనా వచ్చినా కూడా టికెట్ తీసుకుని వెళ్లాలని నిబంధనలు ఎమ్మెల్యే పాటిస్తూ వారి తో పాటు వచ్చిన వారికి కూడా విఐపి టికెట్లు ఇప్పించి ఆలయం లోకి ప్రవేశించగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి, బొంపల్లి దేవేందర్ రావు, కుందూరు వెంకట్ రెడ్డి, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, చందర్ రెడ్డితో పాటు ఆలయ నూతన డైరెక్టర్లు, ఆలయ ఈఓ నాగేశ్వర్ రావు తో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం తీర్మాణం చేయాలి : కడియం

నవతెలంగాణ-హస్నకొండ



ఎన్నో దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న దళితులకు న్యాయం జరగాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీని ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని అలాగే గత ప్రభుత్వంలో దళితబంధు లబ్ధిదారులకు బ్యాంకులో ఉన్ననిధులు ఖర్చు చేయుటకు సీలింగ్ ఎత్తివేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ హరిత హోటల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి అప్పుడు ఉపముఖ్యమంత్రిగా ఉన్న నేను నాటి సీఎం కేసీఆర్‌తో కలిసి ప్రధానమంత్రి మోడీని కలిసి ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని వినతిపత్రం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై అనుకోని తీర్పు వచ్చిందని ఎస్సీ వర్గీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని దానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో పార్లమెంట్ బిల్లు ద్వారానే సాధ్యం అవుతుందని తేల్చింది అని అన్నారు. అయితే గత ఎన్నికలలో ప్రధానమంత్రి మోడీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారని కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం తన అనుకూలతను ఏడుగురు సభ్యులు గలకమిటీకి అందజేయాలని కోరారు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సీనియర్ న్యాయవాదిని నియమించాలని కోరారు. అయితే తెలంగాణలోని దళితులు గంపెడంత ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని వారిఆశలు నెరవేరాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.

దళిత బంధు ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

గత ప్రభుత్వంలో ఎస్సీల అభ్యున్నతికి దళిత బంధు ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందని నియోజకవర్గానికి 1100 మంది చొప్పున 13700 మందిని ఎంపికచేసి వారి ఖాతాలలో 9.90 వేలు డిపాజిట్ చేశామని అయితే కొందరు అందులో కొంత నిధులువాడుకున్నారని మిగతా నిధులు వాడుకునేలోపే ఎన్నికల కోడ్ రావడంతో ఎన్నికల కమిషన్ వాటిని ఆపిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అలాగే దళిత బంధం కొనసాగాలని గత ప్రభుత్వం ఎంపిక చేసిన వారందరికీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ దయాకర్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వంపై విమర్శలు తగవు : కూరపాటి వెంకటనారాయణ

నవతెలంగాణ-హనుమకొండ




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి కనీసం నెలరోజులు పూర్తికాకుండానే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం తగదని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ హరిత హెూటల్లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు నూతన ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి నెల రోజులు మాత్రమే గడిచాయని అప్పుడే 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలు ప్రకటించి అధికారం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 30 రోజులకే అవాకులు చివాకులు పేలుతూ బీఆర్ఎస్ పార్టీ రచ్చకెక్కి గగ్గోలు పెడుతున్నదని ఆరోపించారు. వందల కొద్ది హామీలు ఇచ్చి 10 సంవత్సరాలపాటు అధికారం పొంది పట్టుమని ఐదు శాతం హామీలను కూడా అమలు పరచక ప్రజల ఆగ్రహానికి గురి అయిన దుస్థితిలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి ప్రతిపక్ష స్థానంలో కూర్చున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకులు ముఖ్యంగా కుటుంబ నాయకులు కొత్త ప్రభుత్వాన్ని నిందిస్తూ గగ్గోలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ పోయింది? నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎవరి ఎత్తుకు పోయింద్రు. బీసీ కార్పొరేషన్లు ఎండబెట్టింది ఎవరు? మిగులు రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల కుప్పగా మార్చింది ఎవరు? ప్రశ్న పత్రాల లీకేజ్ కి బాధ్యులు ఎవరు? లక్షల మంది పేద రైతుల భూములను ధరణిలో మాయంచేసింది ఎవరు? ప్రభుత్వ విద్య, వైద్యరంగాలను మోసం చేసింది ఎవరు? ప్రైవేటు విశ్వవిద్యాలను ప్రోత్సహించి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కుప్పకూల్చిందెవరు? పదేళ్లపాటు ప్రజలకు దూరంగా ఉండి ఫామ్‌హౌస్‌కు పరిమితమైన ముఖ్యమంత్రి ఆయన కుటుంబ సభ్యులు ప్రశ్నించే హక్కు కోల్పోయిన విషయం మర్చిపోయారా? ఈ ప్రశ్నలన్నిటికీ ప్రజల ముందు ఉండి సమాధానాలు చెప్పవలసిన అవసరం గత ప్రభుత్వ నాయకులకు పట్టదా? వేల కోట్ల అక్రమ సంపాదనతో వందల ఎకరాల భూముల ఎస్టేట్ సంపాదనతో తులతూగుతున్న నాయకులు ఇప్పుడిప్పుడే మాట్లాడం సబబుకాదన్నారు.

రాబోయే ఐదేళ్లపాటు మాట్లాడకుండా మౌనంగా ఉండావలసిన ధర్మం గుర్తించండి అని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సభ తీర్మానించింది. ఈ సమావేశంలో సోమ రామూర్తి పుల్లూరు సుధాకర్, డాక్టర్ అని సిద్ధికి, చింత కింది కుమారస్వామి, సంగులాల్, దాసరి కష్టారెడ్డి, ప్రముఖ ఉద్యమకా రుడు గుడిమల్ల రవికుమార్, రిటైర్డ్ లెక్చరర్ బాబురావు, రైతు నాయకులు బుచ్చిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, అంజన్‌రావు బొమ్మినేని పాపిరెడ్డి, ప్రముఖ ఉద్యమ ఉపాధ్యాయు రాలు సుశీల ప్రసంగించారు.

కన్నులపండుగగా కొత్తకొండ వీరభద్రస్వామి జాతర

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ప్రకతి రమణీయతకు ఆనవాళ్లుగా ఉన్నటువంటి మండలంలోని కొత్తకొండ గ్రామంలో వీరభద్రస్వామి జాతర సోమ, మంగళవారాల్లో కన్నుల పండుగగా జరిగింది. సుదూర ప్రాంతాల నుం డి సందర్శకులు భారీ సంఖ్యలో హాజర య్యారు. అలనాటి కొండపై ఉన్న దేవాల యాన్ని చూడడానికి కొండపైకి సందర్శ కులు ఎక్కడానికి పోటీ పడుతున్నారు జాతరలో కొత్తపల్లి ఎడ్లబండ్ల రథాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి కంట్రోల్ రూమ్ ద్వారా ట్రాఫిక్ అంతరాయం జరగకుండా పోలీసులు నిత్యం పర్యవేక్షించారు. వక్ష ప్రసాదం పేరిట మామిడి మొక్కలను సందర్శకులకు వక్ష ప్రసాదదాత జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి అందిస్తు న్న మొక్కలను మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రారంభించారు.

ప్రముఖుల సందర్శన

వీరభద్ర స్వామిని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, వక్ష ప్రసాద దాత జనప రెడ్డి సురేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డిపిఓ జగదీశ్వర్ పలు పార్టీల నాయకులు వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు.

19న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈ నెల 19న ములుగు రోడ్, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. యాక్సిస్ బ్యాంక్‌లో దాదాపు (80) ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును. అభ్యర్థుల వయసు 18 నుండి 28 ఏళ్లలోపు నిరుద్యోగ యువతి, యువకులు అర్హులు అని తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ సంవత్సరానికి రూ.2.24 లక్షల వరకు ప్రోత్సాహకం, తెలంగాణలో అన్ని జిల్లాలలో యాక్సిస్ బ్యాంక్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. అర్హత ఆసక్తి గల యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ములుగు రోడ్‌లోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు.మరిన్ని వివరాలకు నెం. 9848895937 ,9700922136లో సంప్రదించాలన్నారు.

18న ఉచిత మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

నవతెలంగాణ-దామెర



ఉచిత మెగా క్యాన్సర్ స్లీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ల్యాదెళ్లలో రెడ్‌క్రాస్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఈనెల 18 న ఉచిత మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ దివాకర్ జంధ్యం యుఎస్ఏ, ఎన్ఆర్ఐవిఏ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్ ములుగు రోడ్డులోని ఒమేగా బన్ను హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రధానంగా మహిళలకు సంబంధించిన రొమ్ము క్యాన్సర్, సర్వేవికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, మామియో గ్రామ్ ఎక్స్‌రే, ఆంకాలజిస్ట్, రక్త మూత పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి, మార్చిలో వికలాంగులకు కత్రిమ అవయవాలకు సంబంధించిన క్యాంపు ని నిర్వహించ పడుతుందని కూడా తెలిపారు. గురువారం జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ పాఠశాలలో యూఎస్ఏ వారి సౌజన్యంతో పుస్తకాలు, బెంచీలను కూడా విరాళంగా అందజేస్తామన్నారు. అసాధారణమైన ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారికి ఉపరకార వేతనాలు, పాఠశాలకు లాప్‌టాప్‌ను కూడా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ ప్రతినిధి రాజేందర్, గన్ను సతీష్ కుమార్, మాందాటి శ్రీకాంత్, పిడుగు అనిల్, డెంగ్యూ అనిల్, సుధాకర్, ప్రశాంత్, సుమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ముంచేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-ఖానాపురం



పాకాల చివరి ఆయకట్టు రైతుల పంటపొలాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తైబందీ ఖరారు చేయడంతో ఎంతో ఆశగా మండల రైతులు యాసింగి నార్లు పోసుకొని, నాటు వేసుకునే సమయానికి పైప్‌లైన్ లీకేజీలు ఉన్నాయని చివరి ఆయకట్టు వరకు నీరు అందించలేమని చెప్పి నమ్మిన రైతులను నట్టేట ముంచే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చేస్తున్నారని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఓడిసి ఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయకట్టు మొత్తానికి పూర్తి తైబందీని ఖరారు చేస్తూ ప్రకటించిన ఎమ్మెల్యే చివరి ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందించలేని పైప్ లైన్లు లీకేజీలు ఉన్నాయని వస్తున్న సమాచారానికి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాకాల ఆయకట్టు పూర్తి తైబందీని ఖరారు చేసి రైతులకు అండగా నిలబడి ఒక ఎకరా రైతు పొలం కూడా ఎండిపోకుండా అహర్నిశలు కష్టపడి రైతులకు అండగా నిలిచారని అన్నారు. దేశానికి రైతు వెన్నెముకలాంటి వారని రైతును మోసం చేసిన ఏ ప్రభుత్వం నిలకడగా నిలబడి లేదని గుర్తు చేశారు. అసాధ్యమని గుర్తించకుండా ముందస్తు హామీలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు వెంటనే క్షమాపణలు చెప్పి రైతు నష్టానికి పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, రాగంపేట సర్పంచ్ ఐలయ్య, తక్కలపెల్లి బాబు రావు, మౌలానా, కర్ర క్రిష్ణా రెడ్డి, యాకుబ్‌పాషా, కోరె సుధాకర్, రాధారపు అశోక్, రాంనర్సింహారెడ్డి, అశోక్, రామస్వామి, కుమార్, పూలునాయక్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ హై స్పీడ్ ఇంటర్నెట్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ పాలకుర్తి పరిసర ప్రాంత ప్రజలకు పాలకుర్తి, ముత్తారం, వల్మిడి గ్రామాల్లో ఆప్టికల్ ఫైబర్ ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్గిస్తున్నట్లు ఆ సంస్థ అధికారి సబ్ డివిజనల్ ఇంజనీర్ చంద్రగిరి ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దీనికి గాను సిస్టమ్స్ అన్ని 10జిలోకి అప్ గ్రేడ్ చేశామన్నారు. కస్టమర్స్‌కి హైస్పీడ్ బ్రౌజింగ్, ఆన్లైన్ లావాదేవీలకు హై సెక్యూరిటీ వుంటుందని తెలిపారు. ఉచితంగా లాండ్ లైన్ ఫోన్ పెట్టుకొని అపరిమిత కాల్స్ చేసుకొనే వెసులుబాటు కల్పించామని తెలిపారు. ప్లాన్ ధరలు కేవలం 399 నుండి ప్రారంభం అవుతాయని, ఓటీటి ప్యాక్‌లు, వార్షిక ధరలో రాయితీలు కలవని, ఈ సౌకర్యాన్ని పాలకుర్తి, ముత్తారం, వల్మిడి గ్రామాల పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకోసం 9490124838 నెంబరును సంప్రదించవచ్చని చంద్రగిరి ప్రసాద్ తెలిపారు.

మొక్కులు చెల్లించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం మండల కేంద్రంలో గల వల్మిడిలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంతో పాటు బమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నవతెలంగాణ'లో ప్రతీ అక్షరం ప్రజల కోసం

- సీఐ సాయి రమణ

నవతెలంగాణ-నర్మెట్ట



'నవతెలంగాణ' దినపత్రికలో వచ్చే ప్రతీ అక్షరం ప్రజల కోసం అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానిక సీఐ సాయి రమణ అన్నారు. మంగళవారం నర్మెట్ట సీఐ పోలీస్ కార్యాలయంలో 'నవతెలంగాణ' 2024 క్యాలెండర్‌ను సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో దినసపత్రికలు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా 'నవతెలంగాణ' పత్రిక పనిచేస్తుందని కొనియాడారు. నేటి సమాజంలో మీడియా పాత్రకీలకమని సమాజ అభివృద్ధి చేసే విధంగా పత్రికలు పని చేయాలని ఆకాంక్షించారు.

ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



కాంగ్రెస్ మండల ఇంచార్జీగా సదానందం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద సదానందం గౌడ్‌ను కాంగ్రెస్ మండల ఇంచార్జిగా స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగాపురం ఇందిరా నియమించినట్లు సోమవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఈ భాద్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



కన్నుల పండువగా రేపల్లెవాడ నోము

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినం రోజున వైశ్య సంఘం హాలులో 50 మంది మహిళా జంటలు పెద్ద ఎత్తున మూకుమ్మడిగా సోమవారం రేపల్లెవాడ నోము నోచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంచూరి కమల, ఇమ్మడి మాధవి, దాంశెట్టి శ్రావ్య, గందె సమత, సరోజన, అనూష, అనిత స్రవంతి అంచురి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మధురం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఉన్న నైపుణ్యాన్ని వెతికి తీయడానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు త్వరలోనే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు న్యాయ నిర్ణేతలు పాల్గొన్నారు.

పందెం కోళ్ల రాయిళ్ల అరెస్ట్

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలో 2000 రూపాయల బిట్టుపెట్టి పందెం కోళ్ల ఆట నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణా జిల్లాకు చెందిన చల్ల అరవింద్, పెనుగొండ గోపి, చానంగుల సుబ్బారావులు ఇటుక చేస్తూ జీవనం సాగించేందుకై మండలంలోని లక్ష్మక్కపెల్లి శివారులో నివసిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పందెం కోళ్ళు తెచ్చి పందెం కోళ్ల ఆట నిర్వహిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

గీతా కార్మికునికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రానికి చెందిన కల్లుగీత కార్మికుడు బోయిని సంతోష్ రోజువారీ వృత్తిలో భాగంగా సోమవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. రెండుచేతులు,నడుము, కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో తోటి కల్లుగీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స కోసం జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం సంతోష్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇవ్వాలని, వారి కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- జనసంద్రంగా మారిన ఆలేటి ఎల్లవ్వ జాతర
- బోనమెత్తిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ఆలేటి ఎల్లవ్వ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి బోనాలు, కోలాటాలతో, డోలు, డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి బోనమెత్తి, ఎల్లవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవ్వ జాతర ఉత్సవాల సందర్భంగా బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న ప్రతీ మహిళకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో గల తాటి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అలేటి ఎల్లవ్వ ఆలయాన్ని గత పాలకులు విస్మరించారన్నారు. రాబోవు జాతర వరకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, చిలువేరు కృష్ణమూర్తి, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, జలగం కుమార్, లోనే శ్రీనివాస్, పసులాది వెంకటేష్, మొగుల్ల కుమార్, గంగు కృష్ణమూర్తి, బక్క పుల్లయ్య, శ్యాంసుందర్ రెడ్డి, నాగయ్య, లావుడియా భాస్కర్ నాయక్, బానోతు రమేష్ నాయక్, బలేని యాకన్న, ఏలూరి యాకన్న, బలేని సంపత్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆలేటి ఎల్లవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జనసంద్రంగా మారిన ఎల్లవ్వ జాతర

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జరిగిన ఆలేటి ఎల్లవ్వ జాతర జనసంద్రంగా మారింది. ఎల్లవ్వను దర్శించుకుని మొక్కులు తీర్చేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం బోనాలు శివసత్తులు భక్తులతో సందడిగా మారింది. ఆలయ సమీపంలో గల తాటి చెట్టు వద్ద భక్తుల సందడి కోలాహలంగా మారింది. ఆలయం చుట్టూరా ఉన్న పొలాల్లో నీళ్ల నిలవడం భక్తులు కొంత అసౌకర్యానికి గురైనప్పటికీ, జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మందులను పంపిణీ చేశారు. పాలకుర్తి నుండి అయంగారిపల్లి వరకు రోడ్డు మరమ్మత్తు వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్‌ల వద్ద వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

మండల కేంద్రంలో బీభత్సం సృష్టించిన కందిరీగలు

- పలువురికి తీవ్ర గాయాలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో లేని డాక్టర్లు
- టీయూపీ వాళ్లు అందుబాటులో ఉండాలి : డాక్టర్ సిద్ధార్థ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో కందిరీగల రూపంలో మండల ప్రజలను గాయాలవ్వడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వివరాలలోకి వెళితే మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు తమ తమ పనులను చేసుకోవడానికి మండల కేంద్రంలోకి వచ్చారు. కొందరు జనగామ రోడ్డులోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ పోసుకోవడానికి, అలాగే కొందరు మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి రాజయ్య, జనగామ రోడ్డులోని ఎస్సార్, హెచ్‌పీ పెట్రోల్ బంకులో తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోసుకొని వస్తుండగా స్థానిక దుర్గమ్మ గుడి సమీపానికి రావడంతో అక్కడికి ఎక్కడి నుండో కందిరీగల గుంపు ఒక్కసారిగా వచ్చి దాడి చేయడం జరిగిందన్నారు. మండలంలోని బోనకొల్లూరు గ్రామానికి చెందిన చేర్యాల సందీప్ కుమార్, ఎస్.బాలరాజు, పి.మహేష్, అలాగే ఇటుకలపల్లికి చెందిన బొడిగం మహేశ్వరి, బోడిగం చంద్రారెడ్డిలపై కందిరీగలు దాడి చేయడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు గుర్తించి వారందరినీ కాపాడడానికి పొగలు పెట్టి కందిరీగలను దారి మళ్లించే క్రమం చేశారు. మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి రాజయ్య పై తీవ్రంగా దాడి జరిగిందని తెలిపారు. వీరందరినీ హుటాహుటిన స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో స్థానికులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రైవేట్ కారులో జనగామకు తరలించారు.

మండల ప్రజలకు అందుబాటులో లేని వైద్యం...

ప్రభుత్వం నుండి అధికారులు బచ్చన్నపేట హాస్పిటల్ అప్డేషన్ అయిందని ఈ హాస్పటల్లో పలువురు డాక్టర్లు 24 గంటలు వైద్యం నిరంతరం అందిస్తారని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ మంగళవారం చోటు చేసుకున్న సంఘటనలో ప్రభుత్వ అధికారులు చెబుతున్న తీరు వేరు ఈ హాస్పిటల్‌లో జరుగుతున్న తీరు మరోలా కనిపిస్తుందని ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 26 గ్రామాల ప్రజలకు ప్రతిరోజు ఏ గ్రామంలో ఏ సంఘటన చోటుచేసుకుందో ఎవరికి తెలియదు అయినప్పటికీ మండల కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నిరంతర వైద్యం రాష్ట్ర ప్రజలకు ఉంటుందని తెలుపుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యమా..? ఉద్యోగుల నిర్లక్ష్యమా..? బయటపడాల్సి ఉంది.

టీయుపీ డాక్టర్లు అందుబాటులో ఉండాలి : డాక్టర్ సిద్ధార్థ రెడ్డి

మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాల వరకు మా డాక్టర్ అందుబాటులో ఉన్నారు. మా డ్యూటీ నాలుగు గంటల వరకు మా డాక్టర్ మూడు గంటల 20 నిమిషాలకు హాస్పిటల్ నుండి బయలుదేరింది. నాలుగు గంటల నుండి టియూపి డాక్టర్లు అందుబాటులో ఉండాలి మాకు పలు రకాలుగా మీటింగ్‌లు ఉంటాయి. వాటన్నింటినీ అటెండ్ చేయాల్సి ఉంటుంది. టీయుపి డాక్టర్లు డ్యూటీలోకి రావాలి. వారు రారు వారి ఇష్టారాజ్యం వారు ఎప్పుడు వస్తారు..? ఎప్పుడు పోతారో..? కూడా తెలియదు.



మద్యం మత్తులో గొడవలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో ఉన్నటువంటి మూడు వైన్స్‌ల నిర్వాకం వల్ల మండల యువకులు బానిసై గొడవలు పడుకున్న సంఘటనలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. సంక్రాంతి కనుమ సందర్భంగా మండల కేంద్రంలో తిరుమల వైన్స్‌లో మందును సేవించి ఎవరికివారు వెళ్లే క్రమంలో కల్తీ మద్యం కారణంగా నా బైక్ అడ్డంగా నీ బైకు ఎందుకు ఎందుకు పెట్టినవ్ అని దురుసుగా ప్రవర్తిస్తూ ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవకు దారి తీసింది. అక్కడ ఏమి జరుగుతుందో అని కోణంలో అక్కడ ఉన్న ప్రజలు ఒకరి ఒకరిని ఒకరిని పక్కకు జరుపుకున్నప్పటికీ ఇద్దరి ఆవేశాలు మితిమీరడం శోచనీయం.

ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 82వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, బైరు భార్గవ్, నాయకులు చక్రాల రఘు, పోగు శ్రీనివాస్, కమ్మగాని నాగన్న గౌడ్, మాచర్ల పుల్లయ్య, నీరటి చంద్రయ్య, ఏలూరి యాకన్న, చింతం వెంకన్న చిలువేరు కృష్ణమూర్తి చిలువేరు బాలరాజు, బండిపెల్లి మనమ్మ, లోనే శ్రీనివాస్, పసులాది వెంకటేష్, పసులాది ప్రశాంత్‌లతోపాటు కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే పోటీలు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు,యువతులు,విద్యార్థినిలతో పాటు యువకుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ, కబడ్డీ పోటీలను నిర్వహించామని మంచు కుల యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదరి హరీష్ తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని మంచు కులలో ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి బహుమతి అనూష, రెండో బహుమతి రాపాల సంధ్య, మూడవ బహుమతి బి.శిరీష కైవసం చేసుకోగా, కబడ్డీ పోటీల్లో యువసేన యూత్ మొదటి బహుమతి, అంబేద్కర్ యూత్ రెండో బహుమతి సాధించారు. పోటీలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు అని కేసముద్రం ఎస్ఐ వంశీధర్, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం స్టేషన్‌లో పట్టణ స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలకు సోమవారం సాయంత్రం స్థానిక రామ మందిరంలో బహుమతులు అందజేసినట్లు నటరాజ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కేసముద్రం పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రామ మందిరం కమిటీ అధ్యక్షులు ఓలం సత్యనారాయణ, నటరాజ కళానికేతన్ ప్రధాన కార్యదర్శి రావుల మురళి, కోశాధికారి కుర్న హరినాథ్, ఉపాధ్యక్షులు నాగన బోయిన వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు పులిగిల్ల రాములు, జక్కుల కృష్ణ, నల్ల కిరణ్, శీలం సత్యనారాయణ, రేణిగుంట్ల సుధాకర్, గుల్లపెల్లి రాజేష్,వేల్పుల రేవంత్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ రావుల రాజు వరంగల్‌చే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.కాగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన పెద్ద బజారు మొదటి బహుమతి నాగనబోయిన సృష్టి యాదవ్, ద్వితీయ బహుమతి కొత్తపల్లి శ్రావణి, తృతీయ బహుమతి నల్ల ప్రతిభ, మార్కెట్ బజార్: ప్రథమ బహుమతి శివరాత్రి శ్రీలక్ష్మి, ద్వితీయ బహుమతి చీదరి శ్రీదేవి, తృతీయ బహుమతి రాపాక సుమలత, కిష్టాపురం ప్రథమ బహుమతి వేల్పుల తేజశ్రీ, ద్వితీయ బహుమతి మామిడి శెట్టి సౌజన్య, తృతీయ బహుమతి జాటోత్ సమత, లక్ష్మీనగర్ ప్రథమ బహుమతి పిడుగు అఖిల, ద్వితీయ బహుమతి శీలం శ్రీ వర్ష, తృతీయ బహుమతి రేణిగుంట్ల పద్మ గెలుపొందారు. కాగా ముగ్గుల పోటీ విజేతలకు సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, నటరాజ్ కళానికేతన్ బాధ్యులు బహుమతులు అందజేశారు.



చికిత్స పొందుతూ బాలుడు మృతి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కస్తూరినగరం గ్రామానికి చెందిన బాధవత్ శ్రీను కుమారుడు సాయి చరణ్(9) బాలుడు ఈ నెల 4న ఇంట్లో ఉన్న గుర్తు తెలియని గడ్డి మందును కూల్ డ్రింక్ అనుకోని ప్రమాదవశాత్తు తీసుకున్నారు. విషయం గమనించిన తల్లి తండ్రులు వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లి, అక్కడ నుంచి ఖమ్మం తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు ఈ 7న తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం ఆ బాలుడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతిని తండ్రి బాదావత్ శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.



క్రీడలతో మానసికోల్లాసం : సునీత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు ఐకమత్యాన్ని, మానసికల్లోసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ అన్నారు. వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మహిళలకు, యువతకు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఆంజనేయ యూత్ సహకారంతో సంక్రాంతి ఉత్సావాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి సంక్రాంతి రోజున వార్డులోని యువత క్రీడలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధి కూడా లభిస్తుందని, క్రీడల్లో మంచి ప్రతిభ చూపి వార్డుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ యూత్ కార్యవర్గం, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కమాలుద్దీన్, కందుల రాజు, కేమిడి కృష్ణ, శీన చింతకింది నరేష్, కిరణ్, విక్రమ్, బెజవాడ కేశవులు, బాబుతోపాటు వార్డు యువత పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన దొమ్మాటి సాంబయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ కాంటెస్ట్ అభ్యర్థి దొమ్మాటి సాంబయ్య మంగళవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముత్యాల నరసయ్య తల్లి ముత్యాల నీలమ్మ (70), కొయ్యడ స్వామి తల్లి కొయ్యడ సంతోషమ్మ (65) గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా వారిని వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి దొమ్మటి సాంబయ్య పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి నాగేశ్వరరావు, రాపోలు రామ్మూర్తి, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం పాష, ఎస్సి సెల్ మండలాధ్యక్షుడు చిన్న నాగేష్, హర్యానాయక్, వెల్ది గ్రామ శాఖ అధ్యక్షులు భత్తిని మల్లేష్, మాజీ ఎంపీటీసీ కారంపొడి వెంకటనర్స్, ఓరిగంటి మనోహర్, వేణు, కొయ్యడ బిక్షపతి, పెంతల మోహన్ రెడ్డి, గుర్రాల ప్రభాకర్, పసుల జార్జి, కన్నారపు వెంకటస్వామి, బొల్లపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభం

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండల కేంద్రంలోని ఆర్‌విఎస్ కాంప్లెక్స్ వద్దమంగళవారం ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్రాంచ్‌ను రీజినల్ మేనేజర్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి వాస్తవ్యులు డాక్టర్ రామిని విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ముత్తూట్ మనీ లిమిటెడ్ 130 ఏళ్ల చరిత్ర కలిగి దేశంలో ఐదువేల బ్రాంచ్‌లను నెలకొల్పి మూడు వేల కోట్ల టర్నోవర్‌తో దిగ్విజయంగా నడుస్తున్నాయని తెలిపారు. కొత్తగా రఘునాథపల్లి మండల ప్రజల సౌకర్యం కొరకు బ్రాంచ్‌ను ఇక్కడ నెలకొల్పినట్లు, ఒక్క రూపాయి అతి తక్కువ వడ్డీకే బంగారం ఋణం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, ఎంపీటీసీ పెర్నె ఉష రవి, వెల్ది సర్పంచ్ కొయ్యాడ మల్లేష్, కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ కొంరెల్లి, ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది యాకస్వామి, అరుణ్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రంగురంగుల ముగ్గులు వేస్తున్న మహిళలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తమ ఇండ్ల ముందు తమ ముగ్గులతో అలంకరించుకొని సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటిల్లి పాధి చిన్న పెద్ద అందరూ కలిసి సంక్రాంతి పండుగను నిర్వహించుకున్నారు.



రసాయన శాస్త్రంలో సవితకు డాక్టరేట్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కల్వాల గ్రామానికి చెందిన చీకటిసవిత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సవిత ప్రస్తుతం మంచిర్యాల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగాధిపతిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా ఆమె భర్త చీకటి అశోక్ గౌడ్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ హిటిరోసైక్లిక్ ట్రయాజోల్ అండ్ ఐసోగ్జాజోల్ డెరివేటివ్స్ అంశంపై చేసిన పరిశోధనలకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టరేట్ పొందిన సవితను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ అధికారి శ్రీనివాస్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గల 5 మైనారిటీ గురుకుల (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల కళాశాలలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను 5 నుండి 8వ తరగతులలో మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందుటకు అర్హత గల విద్యార్థిని విద్యార్థులు http://tmreis.telangana.gov.in నందు ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఎంపిక, అర్హతలు, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన పత్రాలు, ఇతర వివరాలకు 9885983942/7396691373 ఫోన్ నంబర్లలో గాని దగ్గరలోని మైనార్టీల గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని శ్రీనివాస్ తెలిపారు.



జార్జిరెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

కుల, మత, వర్గ అసమానతలపై పోరాటం చేస్తూ వీరమరణం పొందిన యువ కిశోరం జార్జి రెడ్డి పోరాట స్ఫూర్తిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ అన్నారు. జార్జిరెడ్డి 77వ జయంతిని మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జి రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుడుగట్టిన మనువాదం యూనివర్సిటీలో విలయ తాండవం చేస్తున్న తరుణంలో మనువాదుల ఆగడాలను ఎండ గడుతూ జీనా హైతో మర్ నా సీఖో కదం కదం పర్ అనే నినాదంతో ఉద్యమాన్ని రగిలించి తెలంగాణ విద్య మైదానాలలో ప్రగతిశీల ఆలోచన బీజాన్ని నాటి మహత్తర విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారని జార్జ్ రెడ్డి సేవలను కొనియాడారు. దేశంలో నేడు కొనసాగుతున్న అసమానతలపై మతం ముసుగులో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, మూఢ విశ్వాసలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పవన్, ప్రసాద్, వినయ్, పృథ్వీరాజ్, సతీష్, శ్రీను, ఐ.వినయ్, సాయికుమార్ పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి సాంప్రదాయలను కాపాడండి

- ఐద్వా జిల్లా కార్యదర్శి గాడి పెళ్లి ప్రమీల



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలుగు రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక 30వ వార్డులోని గుండ్లకుంట కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మానుకోట పట్టణ స్థాయి ముగ్గుల (రంగవల్లిక) పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీసాల స్వరూప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల, భద్రాద్రి కొత్తగూడెం డీఎస్పీ బోడ్డు అశోక్ సతీమణి శోభారాణి పాల్గొని మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ పోటీలకు న్యాయం నిర్ణేతలుగా ఉపాధ్యాయులు తోట యాకన్న, ఖమ్మం డిఎట మమత వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిని పందిరి శిరీష, ద్వితీయ బహుమతినీ బొల్లంపల్లి గౌతమి, తృతీయ బహుమతిని భవ్య శ్రీ గెలుపొందగా మరో మూడు కన్సోలేషన్ బహుమతులను తలారి శృతి, పడిశాల సోనీ, శ్రీ హర్షిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చీపిరి యాకయ్య, నూనె శ్రీనివాసు, సీపీఎం శాఖ కార్యదర్శి పూల సురేష్, గుమ్మడూరు సీపీఎం శాఖ కార్యదర్శి బేతమల్ల విజయలక్ష్మి, మచ్చ వెంకన్న, గుడ్ల బిక్షపతి, పిట్టల ఉపేందర్, స్థానిక మహిళ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దుడ్డేల సుజాత, మీసాల స్వరూప, చేరాల రాజేశ్వరి, దాసరి శ్రీనివాస్ తలారి శైలజ, ఎస్కే మహమ్మద్, బొల్లపల్లి సురేష్, బేతమల్ల వెంకటాద్రి, కుర్ర రవి, మిసాల శ్రీనివాస్, కుక్కల ప్రసన్న, పాక నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా యథావిధిగా కొనసాగాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే వేసవికాలంలో మానుకోట పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఏటిగడ్డ తండా వద్ద గల ఫిల్టర్ బెడ్‌ను చైర్మన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్‌లో వాటర్ స్టోరేజ్, మోటార్ల పనితీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. చైర్మన్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ల వద్ద పైప్‌లైన్‌ల వద్ద లీకేజీలు లేకుండా చూసుకోవాలని, నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడకుండా రానున్న వేసవి కాలం దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉపేందర్, 13వవార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, ఏఈ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పద్మశాలీల ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో మంగళవారం పద్మశాలీ కమ్యూనిటికి చెందిన నిరుపేద ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆ సంఘం నాయకులు, అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ గడ్డం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన కుమారి పొన్నం నాగేశ్వరి పదవ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి బాసరా కాలేజీలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి రూ. 41,500, మరిపెడ బంగ్లాకు చెందిన విద్యార్థిని కారంపుడి ఉషశ్రీ హైదరాబాద్ గాంధీ కాలేజీలో జీఎన్ఎమ్ నర్సింగ్ చదువుతున్న అమ్మాయికి రూ. 26,500 ఆర్థిక సహాయం అందించామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలీ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అలాంటి ప్రతిభగల పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడానికి పోపా, పద్మశాలీ సంఘం అండగా ఉంటుందని, అలాగే విద్యార్థులు కూడా తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడం మీచేతులోనే ఉందన్నారు. జీవితంలో రాణించి పదిమందికి సహాయయ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోప మండలాధ్యక్షుడు రాపోలు ప్రభకర్, పద్మశాలీ నాయకులు బుదారపు శ్రీనివాస్, గడ్డం ఈశ్వర్, కందగట్ల సోమశేఖర్, కూరపాటి సోమయ్య, చిట్యాల శంకర్, మిట్టకోల రవీందర్, గడ్డం సురేష్, రేగొండ వెంకటేశ్వర్లు, కస్తూరి పులేందర్, జంజిరాల రవీందర్, తుమ్మ నాగేశ్వర్, యువజన సంఘం నాయకులు కురపాటి జగన్, కొండ్లె ఉమేష్, ఎన్నం వెంకట్, చిలుకమారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం



ప్రమాదవశాత్తు జారిపడి లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జగ్గుతండ గ్రామానికి చెందిన ఏడెల్లి సతీష్(36) గ్రామ సమీపంలో బావిలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీప భావి ప్రాంతానికి వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి మరణంతో సంక్రాంతి పండుగ వేళ ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. భార్య ఏడెల్లి స్రవంతి రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

సంక్షేమ ఫలాలతో ఆర్థిక ప్రగతి కనిపించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతిని పెంచేందుకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం ఐడివోసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విద్య పటిష్టతకు కృషి చేస్తున్న పలు సంక్షేమ శాఖల పనితీరును లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌తో కలిసి అధికారులతో సంక్షేమశాఖల అమలుతీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, మైనారిటీ, గిరిజన సంక్షేమం, గురుకులాలు, ఐటిడిఏ, కేంద్రీయ విద్యాలయాల్లో అమలు పరుస్తున్న విద్యా ప్రగతిని, మౌలిక వసతుల కల్పనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యాప్రగతిని పెంచేందుకు పాఠశాలల్లో సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక రూపొందించుకోవాలని అవసరమైన చోట శిక్షకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలల్లో, వసతి గృహాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమం, డిఆర్‌డిఓ సన్యాసయ్య, గిరిజన సంక్షేమం డిడి ఎర్రయ్య, బీసీ సంక్షేమం నరసింహస్వామి, మైనార్టీ సంక్షేమం



శ్రీనివాస్, ఐటిడిఎ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాలరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

నీతి ఆయోగ్‌తో మండల ప్రగతి కనిపించాలి

గంగారం మండలంలో నీతి ఆయోగ్ కార్యక్రమం అమలు తీరు కనిపించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా నీతి ఆయోగ్ 7 అంశాల క్రింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌తో కలసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యంపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించాలని, మండల సమావేశాలు నిర్వహిస్తూ నివేదికలను కోరాలన్నారు. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలని అదేవిధంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించాలన్నారు. గత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వైద్య కేంద్రాలలో, విద్యుత్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, నీటి సరఫరాతప్పనిసరిగా ఉండాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మండలంలో పర్యటిస్తామని పథకాల అమలు తీరును పరిశీలిస్తానని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షిస్తానని ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కార్యకలాపాల ప్రగతిని పరిశీలిస్తామన్నారు. రవాణా, కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావల్సిన చర్యలు చేపట్టాలని, ఉపాధి కల్పనకై యువతలో నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, డిప్యూటీ సీఈవో నర్మద, డీఈవో రామారావు, ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ, గంగారం ఎంపీడీవో అపర్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి మిగిల్చిన శోకం

- కారు, ఆటో ప్రమాదంలో నలుగురు మృతి
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు

నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్రాంతి పండుగ ఆ కుటుంబంలో శోకం మిగిల్చింది. తమను తమ కుటుంబాన్ని కాపాడుతాడు అని ఎంతో ఆశతో దేవుని దర్శనానికి వెళ్లి వస్తూ తిరిగిరాని లోకానికి వెళ్లిపోయిన వారిని కారు రూపంలో ఆ కుటుంబాన్ని మృత్యువు కవళించింది.కారు ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒక కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన ఘటన మానుకోటలో విషాదంగా మారింది. వివరాలు భోగి పండుగ ఆదివారం రోజు రాత్రి మర్నాడు సోమవారం సంక్రాంతి అనగా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామ శివారులో మహబూబాబాద్ గూడూరు వెళ్లే ప్రధాన రహదారి 365పై రాత్రి 11గంటల సమయంలో మహబూబాబాద్ నుంచి గూడూరు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్‌శ్రీను (35), ఇస్లావత్ పాప (శ్రీను తల్లి 65) ఇస్లావత్ రిత్విక్ (శ్రీను కుమారుడు 5), ఇస్లావత్ రిత్విక (శ్రీను కూతురు 4) మృతి చెందారు. వీరంతా నాగార్జునసాగర్ సమీపంలోని బుడియా బాపు దేవుడిని సందర్శించుకుని ఆటోలో ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మహబూబాబాద్ పట్టణానికి చెందిన కొంతమంది కారులో మహబూబాబాద్ వస్తున్నారు. మార్గమధ్యలోనే కారు ఢీకొని ప్రమాదం జరిగింది. ఆటో ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతిచెందగా , 7 గురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులను మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహబూబాబాద్ వస్తుండగా ఎదురెదురుగా కారు ఆటో అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద దాటికి ఆటో నుజ్జు...నుజ్జు అయి శరీరాలు గుర్తుపట్టలేని విధంగా చిద్రమయ్యాయి. ఇద్దరు అక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన ఇద్దరు చిన్నారులను మహబూబాబాద్ గ్రామీణ పోలీసులు తమ వాహనంలో మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటనే చికిత్సను అందిస్తుండగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మృతుల బంధువులు ఆస్పత్రికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించడం అందరిని కలిసివేసింది. మృతులకు మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. తమకు న్యాయం చేయాలని మృతుని కుటుంబ సభ్యులు మానుకోటలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అండర్ బ్రిడ్జి రోడ్డుపై గంట సేపు రాస్తారోకో చేశారు.మృతుల కుటుంబాలను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, కేంద్ర మాజీ మంత్రి కోరిక బలరాం నాయక్ సందర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. మహబూబాబాద్ రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు



చిన్నల్లాపూర్ హాము తండాలో విషాదఛాయలు...

గూడూరు : మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామపంచాయతీ హాము తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను,అతడి కుమారుడు రిత్విక్, కుమార్తె రిత్విక, శ్రీనివాస్ తల్లి, పాప మృతదేహాలను మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం సోమవారం స్వగ్రామం హాము తండాకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. కరోనా సమయంలో శ్రీనివాస్ భార్య శిరీష మూడు సంవత్సరాల క్రితం మృతి చెందింది. రోడ్డు ప్రమాదంలో శ్రీను శ్రీను పిల్లలు తల్లి మృతి చెందడంతో ఆ కుటుంబంలో ఎవరూ లేకుండా మృతి చెందారు. దీంతో ఆముతండాలో విషాద ఛాయలో అమ్ములు కున్నాయి. సోమవారం అంత్యక్రియల్లో బిజెపి రాష్ట్ర గిరిజన మూర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ మృతదేహాలకు నివాళులర్పించారు. తాత్కాలికంగా వాచర్‌గా పనిచేస్తున్న శ్రీను మృతి చెందడంతో అటవీశాఖ సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మంగళవారం జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమీప బంధువైన చిన్న ఎల్లాపురం సర్పంచ్ బాలునాయక్ అంత్యక్రియలను జరిపించారు.



డోర్నకల్ పట్టణ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల

డోర్నకల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని ఉన్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం మంగళవారం పట్టణానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్‌కు సీపీఎం పట్టణ కమిటీ అధ్వర్యంలో పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కి నోచుకోని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్య సిబ్బందిని నియమించాలని, పట్టణంలో ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికి ఇంటి నెంబరులు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానికంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, మండల కేంద్రం నుండి ఆర్టీసి బస్సులను పలు గ్రామాలకు నడిపించాలని, స్థానికంగా లేబర్ అడ్డాను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు యూ శ్రీనివాస్, జెవిఆర్, నవాబ్, ఎస్ రాజేందర్ తదితరులు ఉన్నారు.



అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రాధాన్యత ఆధారంగా సమస్యల పరిష్కారం
- పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులకు సంబంధించి గ్రామాల వారీగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలోని తండాలు, గ్రామాల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన పై ప్రత్యేక దృష్టి సారించామని, వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నూతన మండలం అయిన పెద్దవంగరలో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో సాగునీటి సమస్య ఏర్పడిందని, రైతులకు రెండు పంటల సాగు కోసం నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని ప్రజలకు భరోసా కల్పించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, జాటోత్ నెహ్రూ నాయక్, దుంపల కుమారస్వామి, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవరావు, తోటకూరి శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణాధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, మహిళా గ్రామ పార్టీ అధ్యక్షురాలు బెడద మంజుల, పట్టణ యువత అధ్యక్షుడు అనపురం వినోద్, యూత్ నాయకులు ఆవుల మహేష్, చిలుక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో ఆదివాసీ కుటుంబాలకు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను మంగళవారం అందజేశారు. ప్రథమ బహుమతి గొప్ప యశ్వంత, ద్వితీయ బహుమతి పూనెం సుచరిత, తృతీయ బహుమతి పెనుక అనూషలకు గూడూరు ఆదివాసి దొర పొడుగు కృష్ణమూర్తి,పటేల్ చాపల నాగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, ఊకె లక్ష్మయ్య, కోరం శ్రీరాములు, పూనెం సమ్మయ్య, రేగ సాంబయ్య, కొట్టెం వీరస్వామి, కొట్టెం రవీందర్ పాల్గొన్నారు.



వైభవంగా ఏనే రామస్వామి జాతర

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని గంట్లకుంట గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినాన నిర్వహించే ఏనే రామస్వామి జాతర సోమవారం వైభవంగా జరిగింది. సీతారామ చంద్రస్వామి వారిని అలంకరించి, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే సీతారామ చంద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. సర్పంచ్ చింతల భాస్కర్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు చేశారు.దాతలు రావుల సత్యనారాయణ, బండి సతీష్, రావుల యాకయ్య ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు రావుల మురళీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు, దివంగత నేత జైపాల్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలేపక నగరాజు, ఎండీ ఆయుబ్ ఖాన్, ఎండీ తాజొద్దిన్, ఎండీ నవాజ్ అహ్మద్, వెంకట్ రెడ్డి, రాంచందర్, ఏలెందర్, పర్కల కుమార్, మని, శ్రీహరి, హనుమ, యాదగిరి, బలమొహన్ తదితరులు పాల్గొన్నారు.





క్రీడల్లో గెలుపోటములు సహజం

- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడలతో శారీరక దారుఢ్యం, ఆరోగ్యం లభిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. సంక్రాంతి పండుగ రోజున ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందించారు. మంగళవారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో పగిడిపల్లి ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లు అడాగ పకీర తండా (బొడ్డు తండా) ప్రథమ బహుమతి, పగిడిపల్లి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి దాత గుగులోత్ శివశంకర్, రూ. 10016 షీల్డ్, ద్వితీయ బహుమతి దాత నల్ల కృష్ణ రూ.5016 ఫీల్డ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ శామకూరి మనోహర్‌కు డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ క్రీడల్లో ఓడిపోయిన వాళ్లు బాధపడకుండా గెలుపు కోసం తపన పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు బిక్కు నాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, యూత్ మండల అధ్యక్షులు వెంకన్న, ఉపేందర్, కృష్ణ, యాకన్న నంద్యా నాయక్, మల్లేష్, నరేష్, సంతోష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్ 16వ రోజు ప్రోగ్రాం దాత గార్లపాటి ప్రమోద్ కుమార్, సతీమణి దుర్గా ప్రసన్న రోజా పుట్టినరోజు సందర్భంగా కేసముద్రంస్టేషన్‌లోని పాత అంగడి ప్రాంతంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బెజ్జం ప్రేమ్ కుమార్ సెక్రటరీ పరంకుశం శ్రీహరి, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు, ఫాస్ట్ ట్రెజరర్ చింతా కరుణాకర్, లయన్ మారం సమ్మిరెడ్డి, లయన్ కటుకూరి శ్రీనివాస్, కొడకండ్ల ప్రభాకర్, కొలిపాక గోపి, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

జిల్లా కలెక్టర్ ఛాంబర్లో జాతీయ రోడ్ భద్రత మాసోత్సవం 2024 సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా రవాణా శాఖ అధికారి బి శ్రీనివాస్ మాసోత్సవాల పోస్టర్ లను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ ఉత్సవాలు 15 జనవరి నుంచి 14 ఫిబ్రవరి 2024 వరకూ జరుగుచున్నవి దీనికి యూత్ వాలంటీర్స్, ఎన్జీవోస్ పాల్గొనాలని, ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ఆసక్తి ఉన్నవారు ఎవరైనా జిల్లా రవాణా అధికారి ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిడబ్లుఒ ప్రేమలత, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్ఐ ప్రసాదర్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కొట్టే ప్రసాద్‌ను మంగళవారం స్థానిక ఎంపీటీసీతో పాటు పలువురు మర్యాదపూర్వం కలిసి సన్మానించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, సీనియర్ నాయకులు నల్లబుగ్గ ధర్మయ్య, కుదురుపల్లి సర్పంచ్ భర్త సమ్మయ్య, ఎస్ఎస్‌యుఐ మండల శాఖ అధ్యక్షులు రంజిత్ రెడ్డి, యకులు ఉన్నారు.



వెంకటాపురం తహసీల్దార్‌గా సర్వర్ పాషా

నవతెలంగాణ-వెంకటాపురం

మండల నూతన తాహసీల్దార్‌గా సర్వర్ పాష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తాహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సమ్మయ్య బదిలీపై కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఆయన స్థానంలో సర్వర్ పాషాను తాహసీల్దార్‌గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయనను తహసీల్దాఉర్ కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు.



యువతకు వాలీబాల్ కిట్టు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధి పలుగుల గ్రామపంచాయతీ లోని కుంట్లం గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు పలుగుల గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్డి చంద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం యువతకు వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు మానేం మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, మాజీ సర్పంచ్ మచ్చ రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ శంకర్, అలం సమ్మయ్య, పాలిశెట్టి సంతోష్ ,తోర్రేమ్ శేఖర్ పసుల బాపు, ముత్యాల రవి, తొర్రేమ్ దుర్గయ్య, పాలిశెట్టి సాయికుమార్, ఒడ్డీ మల్లికార్జున్, సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ఓఎస్‌డి అశోక్‌కుమార్ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం భూపాలపల్లి ఓఎస్‌డి అశోక్ కుమార్, ప్రియా శుక్ల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అశోక్ కుమార్ ప్రియ శుక్ల దంపతులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

పందెం రాయుళ్ల అరెస్ట్

నగదు, మూడు కోళ్లు స్వాధీనం

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ నిషేధిత కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై దాడి చేసి ఐదుగురు పందెం రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై గోదరి రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ సంధర్భంగా మండలంలోని తిమ్మంపేట పంచాయతీ పరిధి అబ్బాయిగూడెం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపారు. పందెం ఆడుతున్న వారి నుండి రూ.2300 తో పాటు 3 పందెం కోళ్లను స్వాధీనం చేసుకుని ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

మినీ మేడారం జాతరలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఫిబ్రవరిలో నిర్వహించే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర మేడారం లోనే కాకుండా భూపాలపల్లి నియోజక వర్గంలో పలు చోట్ల మినీ మేడారం జాతరలు నిర్వహిస్తారని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జయశంకర్ -భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా,మండల స్థాయి అధికారులు, మండలాల స్పెషల్ ఆఫీసర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజక వర్గం చిట్యాల మండలం పురేడు గుట్ట వద్ద, మొగుళ్ళ పల్లి మండలం ముల్కలపల్లి వద్ద, భూపాలపల్లి మండలం కమలపూర్ వద్ద, రేగొండ మండలం తిరుమలగిరి, భూపాల పల్లి మండలం గుర్రంపేట గ్రామాలలో మినీ మేడారం



జాతరలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారని అన్నారు. కొన్ని చోట్ల జాతరకు సుమారు లక్షకు పైగా సందర్శకులు హాజరై మొక్కులు చెల్లించుకుంటారని, అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. రెండేండ్ల కిందట కరోన వల్ల వన దేవతలకు మొక్కులు చెల్లించుకునే వారి సంఖ్య తక్కువగా ఉన్నదని, ఈ సారి మినీ మేడారం జాతరకు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందన్నారు. రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతులు ఎర్పాటు చేసి గద్దెల ప్రాంగణంలో మరమ్మతులు చేపట్టాలన్నారు. రోడ్ల మరమ్మ తులు, రోడ్లకు ఇరువైపుల చెట్ల పొదలు తొలగింపు ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి రేడియం స్టిక్కర్లతో పాటు సూచిక బోర్డులు, లైట్లు, ఎర్పాటు చేసి, రోడ్లు లేని చోట తాత్కాలిక మట్టి రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ సౌకర్యార్థం స్నానాలకు, దుస్తులు మార్చుకు నేందుకు ప్రత్యేక గదులు, మరుగు దొడ్లు ఎర్పాటు చేయాల న్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందించాలని, విద్యుత్ సౌకర్యాన్ని మెరుగు పరిచాల న్నారు. సందర్శకుల సంఖ్యకనుగునంగా పారిశుధ్య కార్మి కులను నియమించి పారిశుధ్య పనులు చేపట్టలన్నారు. ఎల్లుండి క్షేత్ర స్థాయిలో నియోజక వర్గంలో మినీ మేడారం జాతర నిర్వహించే గ్రామాలలో పర్యటించి పరిశీలిస్తానని తెలిపారు. ఇప్పటికే చిట్యాల మండలం వెంచరామి శివారు పురెడు గుట్టలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.20 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. మిగతా జాతరకు అధికారులు అంచనాలు తయారు చేస్తే నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లా లో మిగతా చోట్ల జరగబోయే మినీ మేడారం జాతరలకు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు విదేశీ పర్యటన అనంతరం మళ్ళీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మినీ మేడారం జాతరలు జరిగే ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాల న్నారు. పురేడు గుట్ట వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చే సందర్శకుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నడిపేలా చూడాలన్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవాల యానికి వెళ్ళే రహదారులు కొన్ని చోట్ల పాడవడం తో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నా రని రోడ్ల మరమ్మ తులు చేపట్టాలని కోరారు. భుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు లక్షలాదిగా తరలివస్తారని, సందర్శకుల సౌకర్యా ర్థం శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమాదేవి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

365 రోజుల్లో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం సబ్ డివిజన్ లోని మహాదేవపూర్, మల్హర్‌రావు, మహాముత్తారం, కాటారం, పలిమెల తదితర ఐదు మండలాలకు చిరకాల వాంఛ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును 365 రోజుల్లో పూర్తిచేసి ఈ ప్రాంతాల రైతులకు తాగు,సాగునీరందించేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు భరోసా ఇచ్చారు. కాటారం సబ్ డివిజన్ పర్యటనలో భాగంగా మంత్రి దుద్దిళ్ల



మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ రైతుల ఆకాంక్షను నెరవేరుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 40 రోజులు కావస్తోందని ఈ కొద్దీ రోజుల్లోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అమలు చేసినట్లు తెలిపారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును పక్కన పెట్టిందని, పదేండ్లలో చేయలేని చిన్న కాళే శ్వరం ప్రాజెక్టును 365 రోజుల్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే ప్రయత్నం అనేది మొదలయిందని, కార్యరూపం దాల్చేవరకు కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు పూర్తితో నిరుపేద రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సంబంధిత అధికారు లను ఆదేశించారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి 1, 14, 30వ వార్డులలో కాలనీ సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి అధికారులతో కలిసి పర్యటించారు. దీనిలో భాగంగా కాలనీవా సులు ఎదుర్కొంటున్న సమస్యలు గత ప్రభుత్వంలో జరిగిన ఇబ్బందులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యలను మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి పరిష్కరించాలని, పరిష్కారానికి తనవం తు సహకారం చేఆస్తనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చట్టబద్ధంగా చట్టబద్ధత చేయాలని అవినీతి చేసిన అధికారులపై కానీ కాంట్రాక్టర్ ల పై ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశిం చారు. మున్సిపల్ కమిషనర్ కే అనిల్‌కుమార్ కౌన్సి లర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, కురిమిల్ల రజిత శ్రీనివాస్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ దేవాన్, బుర్ర కొమురయ్య, కేతరాజు సాంబమూర్తి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

టేకుమట్ల : గత సంవత్సరం జూలై లో కురిసిన అధిక వర్షాలకు వరద తాకిడికి గురై టేకుమట్ల రాఘవరెడ్డి పేట చలివాగుపై ఉన్న బ్రిడ్జి కూలిపోయిన సంగతి తెలిసిందే. మంగళవారం



స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా కూలిన బ్రిడ్జిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మేడారం జాతర స మయానికి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ ఇంజినీ రింగ్ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జిపై తాత్కా లిక వంతెన ఏర్పాటు చేయడంతో ద్విచక్ర వాహన దారులు, కాలినడక ప్రయాణికులు రాకపోకలు కొనసాగుతున్నాయన్నారు. చలివాగుపై శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినప్పటికీ బ్రిడ్జి ఏర్పాటు చేయడా నికి 3 నుండి 5 నెలల సమయం పడుతుందని మేడారం జాతర దర్శనానికి వెళ్ల మండలంలోని వాగవతలి గ్రామాల ప్రజలు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి మొదటగా మండలంలోని అంకుశా పూర్ గ్రామ శివారు నుండి బ్రిడ్జి అవతలి వైపుకు సుమారు కిలోమీటర్ దూరంలో మట్టి రోడ్డు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం



ప్రస్తుతం బ్రిడ్జి ఉన్న టేకుమట్ల రాఘవరెడ్డి పేట వాగులో అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చేపడితే బ్రిడ్జి శాశ్వత నిర్మాణానికి అవస రమైన సామాగ్రిని తీసుకెళ్లడానికి ఈ రోడ్డు ఉప యోగపడుతుంది అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోనే మట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మేడారం జాతర సమీపిస్తుండగా పెద్ద వాహనాలు వెళ్లడానికి వీలు లేకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని, అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్ కుమార్, తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత, పండుగ శ్రీనివాస్, పొలాల సరోత్తమ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల ఐతు, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు వేశారు. పిల్లలకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

కొత్తపల్లి యూత్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-గణపురం



కొత్తపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగవల్లి కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ముగ్గుల రూపంలో తమ ప్రతిభను ఆవిష్కరించారు. ప్రతి సంక్రాంతికి వినూత్నంగా ముగ్గులు వేసే పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. బొమ్మర స్వాతి,ఉమ్మల అనూష, భాశబోయిన సిరిచంచందన, అఫ్రిన్,మేకల అక్షర, మార్త శ్రీనీత, యూత్ నాయకుల కందగట్ల శ్రీనివాస్, కందగట్లవిష్ణువర్ధన్మామిండ్ల దేవేందర్ అఫ్రాజ్, బండి సూర్య, బొమ్మెర రాజుకుమార్, అబ్బు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-మంగపేట



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రజలు పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం వేకువజామునే నిద్రలేచిన ప్రజలు సమీప గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి భక్తి ప్రపత్తులతో సమీప దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా మహిళలు తమ ప్రత్యేకతను చాటుతూ రంగు రంగుల హరివిల్లుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి సంక్రాంతి శోభను రెట్టింపు చేశారు. పిల్లా పాపాలతో ఆలయాలకు వెళ్లిన ప్రజలు తను చల్లగా చూడాలని కారువుకాటకాలు దరిచేరకుండా పంటలు సమృద్ధిగా పండి సుభీక్షంగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా లక్ష్మీ దేవర బోనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లలోని లక్ష్మీనగర్ లో ముదిరాజుల ఆరాధ్యదైవం లక్ష్మీ దేవర బోనాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు సమర్పించారు.మహిళలు నియమనిష్ఠలతో బోనాలు సమర్పించారు. లక్ష్మీ దేవర ప్రతిమలను ఊరేగింపుగా పెద్దమతల్లి ఆలయం నుంచి పురవీధుల్లో తీసుకెళ్లి లక్ష్మీ దేవర ఆలయం ముందు పట్నాలు వేసి కానుకలు సమర్పించారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, వార్డు సభ్యులు బండి స్వామి,ఆకుల సదయ్య,నాయకులు కేశారపు చెంద్రయ్య రాజ సమ్మయ్య, ముదిరాజ్ సంఘము నాయకులు ఆకుల నారాయణ, కారుపాకల శంకర్,విజ్జన్న, బోనగిరి శంకర్, అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

300 మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని నిరుద్యోగ మహిళల కోసం పోచంపల్లి శ్రీనివార్ రెడ్డి ఫౌండేషన (పీఎస్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 40 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ లో పాల్గొన్న మహిళలకు ములుగు పట్టణ కేంద్రంలో మంగళ వారం 300 కుట్టు మిషన్లను రెడ్కో మాజీ చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మంది మహిళలకు రూ.50 లక్షల విలువైన కుట్టు మిషన్లు అంద జేసినట్టు చెప్పారు. 40 రోజుల పాటు భోజన వసతితో మహిళలకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు.



వీటితోపాటు అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. భవిష్యత్తులో మహిళలకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివార్‌రెడ్డి(పీఎస్ఆర్) ఫౌం డేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు. ములుగు మండలంలోని బం డారుపల్లి, జీవింతరావుపల్లి, ప్రేమ్ నగర్, జాకారం, మల్లంపల్లి, పందికుంట, మదనపల్లి, జగ్గన్నపేట, పత్తిపల్లి, అన్నంపల్లి, దేవగిరిపట్నం, కాసీందేవిపేట, కన్నాయిగూడెం, లాలాయిగూడెం, నల్లగుంట, బండారుపల్లి గ్రామాలకు చెందిన 300 మహిళలు 40 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి మహేందర్ రెడ్డి, ఎలిశాల రజిత, కొండి రవిందర్, సానికొమ్ము దిలీప్ రెడ్డి, బాణాల రాజ్ కుమార్, శిక్షణ ముగించుకున్న మహిళలు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం హామీని అమలు చేయాలి

- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పీక రవికాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అంబేద్కర్ అభయ హస్తం హామీని అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పీక రవికాంత్ డిమాండ్ చేశారు. మంగళ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ,ఎస్టీలకు రూ.12 లక్షలు ఎస్సీల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామని, ఎస్సీ వర్గీకరణ చట్టానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఎస్సీ వర్గీక రణ చట్టానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్, ఎండి షాబీర్, ఎండీ యాకూబ్ పాషా, బల్లెం రాజకుమార్, కసారబోయిన శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలకు పట్టాలు వచ్చేవరకు ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇళ్ల స్థలాలకు పట్టాలు వచ్చేవరకు గుడిసె వాసులు ఉద్యమించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామం సుందరయ్య నగర్‌లో గుడిసె వాసులు మొట్టమొదటి ఆవిర్భావ సభను కడారి నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సుంద రయ్యనగర్ లోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆవి ర్భావ వేడుకలను ప్రారంభించారు. వెంకటరెడ్డి హాజరై మా ట్లాడారు. పేదలు ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారని, వారికి వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుందరయ్యనగర్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు డ్రైనేజీ కరెంటు మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజలు తమ ఐక్యత ద్వారానే హక్కులు సాధించబడతాయని అందుకోసం ప్రజలు మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి వర్ధం అచ్చమ్మ ద్వితీయ బహుమతి కొమ్ము సమ్మక్క, తృతీయ బహుమతి ఊకే సమ్మక్క అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, చిట్టిబాబు మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి, నాయకులు ఉపేంద్ర చారి, పల్లపురాజు



మంచోజు బ్రహ్మచారి, ప్రభాకర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, ఉపాధ్యక్షురాలు మంచాల కవిత గ్రూప్ లీడర్స్ రాజేశ్వరి, సువర్ణ, స్వరూప, శారద, రాంబాబు కొమ్ము రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహుని వరపూజ

నవతెలంగాణ-మంగపేట



మేలో జరుగనున్న శ్రీ మల్లూరు లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా సోమవారం నరసింహ స్వామికి లక్ష్మీ అమ్మ వారికి వరపూజ తంతును ఆలయ ఈఓ సత్యనారాయణ పర్యవేక్షణలో భద్రాచలం నుండి వచ్చిన వేద పండితులు, ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హేమాచల క్షేత్రంలో ఉన్న స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను చింతామణి జలపాతం వద్ద అభిషేకించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను మల్లూరు మాడ వీధుల్లో ఊరేంగించి గ్రామంలోని కల్యాణ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా వరపూజ చేశారు. ఈ తంతును తిలకించేందుకు మండల ప్రజలు తండోపతండాలుగా మల్లూరుకు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ రినోవషన్ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, అర్చకులు, రాజశేఖరశర్మ రాఘవాచార్యులు, ఈశ్వరచంద్ శర్మ వెంకట్ నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్

నవతెలంగాణ - ములుగు

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ కోరారు. మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) ఏటూరునాగారం మండలశాఖ అధ్యక్షుడు మంచర్ల టవి వీరభద్రం అధ్యక్షతన మంగళవారం జరిగింది. మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ 317 జీవో బాధితులకు తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్ లు, బదిలీలు చేపట్టాలని కోరారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, సమగ్ర శిక్ష పరిధిలో ఉద్యోగుల కు సకాలంలో వేతనాలు మంజూరు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనాన్ని అందించేలా మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల ప్రధాన కార్యదర్శి వంకుడొత్ రాంబాబు, జిల్లా కార్యదర్శి ఉట్నూరి రాంబాబు, మండల అసోసియేట్ అధ్యక్షుడు అడప రాజేందర్, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

రాపెల్లి కోటలో 'మన ఊరు- మన ఆటలు'

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని రాపల్లికోట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యూత్ ఆర్గనైజర్ నవీన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం 'మన ఊరు- మన ఆటలు' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, స్కిప్పింగ్,ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆటలపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహాదేవపూర్ ఎస్సై కే ప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎస్సై కే ప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు. అనంతరం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆటలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. ఉపాధి కల్పన శిక్షణలో ముందుకొచ్చే యువతకు ఫీజు రాయితీ కల్పించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా నిర్వహిం చిన కబడ్డీ పోటీలో మొదట బహుమతి ములుకల శ్రీశైలం టీమ్, రెండవ బహుమతి ముల్కల రాకేష్, వాలీ బాల్ మొదట బహుమతి గడ్డం రాకేష్, రెండవ బహుమతి కళ్ళ అరవింద్ టీమ్ గెలుపొందింది. స్కిపింగ్‌లో సౌందర్య, ముగ్గుల పోటీలో మొదట బహుమతి కళ్ళ నవ్య, రెండవ బహుమతి సుష్మిత, మూడో బహుమతి శివమల్లిక, నాలుగో బహుమతి రాణి, జూనియర్ కబడ్డీ మొదట బహుమతి అంజీ, రెండోవ బహుమతి రంజిత్, మ్యుజికల్ చైర్ శ్రావణ, శ్రీధర్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బట్టి తిరుపతి, సిహెచ్ మొండయ్య, ఎం ప్రకాష్, రజిత, సీనియర్ విలేకరి కాత్రేవుల లచ్చయ్య యాదవ్, తడకల కిరణ్ కల్లకట్టయ్య, తిరుపతి, కే లక్ష్మీనారాయణ, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



మిత్రుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో ఫిఫ్త్ బెటాలియన్లు బార్బర్గా విధులు నిర్వర్తిస్తున్న నాగరాజు తండ్రి వేల్పుగొండ కుమారస్వామి ఆకస్మికంగా మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నాగరాజు కుటుంబాన్ని తోటి మిత్రులు బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీసు మిత్ర బృందం సహకారంతో రూ.3500 ఆర్థికసాయం అందించారు. నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రఘు గౌడ్ సందీప్ గౌడ్, శ్రీధర్, రాజు, కిషోర్, సన్నీ చరణ్, గౌసు పషా, నరేందర్, మల్లారెడ్డి పాల్గొన్నారు



ఎన్‌హెచ్‌ఆర్‌సీ గణపురం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి గణపురం మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు దుంద్రా కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య రాష్ట్ర ఈసీ మెంబర్ తోట రాజయ్య హాజరయ్యారు. మండల అధ్యక్షులుగా కొంతం మధుకర్ ఉపాధ్యక్షులుగా మండ ప్రశాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బూర ముక్తీశ్వరను ఎన్నుకొని నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మా సంస్థ కృషి చేస్తుందని అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్‌ఆర్‌సి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణయాదవ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అమత అశోక్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

వెంకటపూర్ మండల కేంద్రంలోని అంతర్గత రోడ్లకు సీసీ రోడ్డును మంత్రి సీతక్క మంజూరు చేయగా రోడ్డుపనుల్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సీతక్క తనయుడు దనసరి సూర్య సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్, సూర్య మాట్లాడుతూ సీతక్క పంచాయితీ రాజ్ మంత్రి అయిన నెలలోపే జిల్లాకు రూ.2 కోట్ల 50 లక్షల నిదులు తీసుకొచ్చిందని, జిల్లాను అభివృద్ధి చేయాలంటే అది సీతక్కతో మాత్రమే సాధ్యం అన్నారు. మేడారం జాతరకు రూ.75 కోట్లు తీసుకువచ్చి జాతర సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, జిల్లా



నాయకులు బాదం ప్రవీణ్, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, ఎన్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి పాల్గొన్నారు.



లక్ష్మణ్‌బాబు ఆర్థికసాయం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అనాథ కుటుంబానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు మంగళవారం ఆర్థికసాయం అందించారు. తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన గంధర్ల రమేష్ తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా జీవిస్తుండడంతో ఆ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు విషయాన్ని జిల్లా అధ్యక్షుని దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన లక్ష్మీ నరసింహారావు తన నివాసంలో అనాథ వ్యక్తికి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు మల్లయ్య, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, పులుసు పురుషోత్తం ఏటూరు నాగారం పీఏసీఎస్ చైర్మన్ కోనూరు అశోక్, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులుగా రాజాలుయాదవ్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా గోవిందారావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన రాజాలు యాదవ్‌ను సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గా ఆ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా లింగయ్య పటేల్ మంగళవారం నియమించారు. రాజాలు యాదవ్ తెలంగాణ యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పని చేస్తూ సామాజిక సేవలందిస్తున్నారు. రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా లింగయ్య పటేల్ తెలిపారు.

'చలో మేడారం' ఫోక్ సాంగ్ చిత్రీకరణ పూర్తి

ప్రొడక్షన్ మేనేజర్ కత్తి రాజ్‌కుమార్(పండు)

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని మేడారంలో సమ్మక్క సారలమ్మ ఫోక్ సాంగ్ హంగామా ప్రొడక్షన్ ఆధ్వర్యంలో చలో మేడారం ఫోక్ సాంగ్ చిత్రీకరణ మంగళవారంతో పూర్తయింది. ఈ సందర్భంగా వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావును, డైరెక్టర్ రఘు జాన్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.కె బాజీ, క్యాస్టింగ్ టోనీ కిక్, నిహాల్ గంగావత్ లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా ప్రొడక్షన్ మేనేజర్ కత్తి రాజ్ కుమార్(పండు) మాట్లాడుతూ మేడారం మహా జాతర ఆదివాసి సాంప్రదాయాలు ప్రపంచ స్థాయిలో అందరికి తెలిసే విధంగా ఫోక్ సాంగ్ చిత్రీకరించినట్లు తెలిపారు. దీనికి పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దమైన జగ్గారావు వారి బంధు మిత్రులు కుటుంబ సభ్యులు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు. జాతరలో వైద్య బృందాలను ఏర్పాటు చేసి అన్ని రకాల మందులు అందజేస్తామని తెలిపారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, హెచ్ఐవీ, క్యాన్సర్ బాధితులకు తమ కంపెనీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ప్రొడక్షన్ మేనేజర్ కత్తి రాజ్ కుమార్ (పండు), పూజారి సిద్ద బోయిన రానా రమేష్, హంగామా చలో మేడారం డైరెక్టర్ రఘు జాన్, మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.కె బాజీ లయారిక్ కందికొండ, క్యాస్టింగ్ టోనీ కిక్, నిహాల్ గంగావతి,తదితరులు పాల్గొన్నారు.



లేతకారి మల్లయ్య స్మారక షెటిల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో లేతకారి మల్లయ్య స్మారక లోకల్ షెటిల్ టోర్నమెంట్‌ను వారి కుమారుడు లేతకారి రాజబాబు అధ్వర్యంలో మంగళవారం అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ప్రారంభించారు. గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.



గెలుపోటములు సహజం : ధనసరి సూర్య

నవతెలంగాణ-మంగపేట

క్రీడల్లో గెలుపోటములు సహజమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. మంగళవారం మండలానికి వచ్చిన సూర్య మండలం లోని మల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు పాండు, వర్ష గడ్డం ప్రశాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ మండల అధ్యక్షులు నరేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మల్లయ్య, యూత్ మండల ఉపాధ్యక్షులు రమేష్, మండల ప్రచార కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

చలిని తట్టుకునేందుకు బ్లాంకెట్లు పంపిణీ

కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనులు చలిని తట్టుకునేందుకు మంత్రి సీతక్క ఆదేశానుసారం బ్లాంకెట్‌లు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇప్పలగడ్డ గ్రామంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో బ్లాంకెట్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా అశోక్ హాజరై మాట్లాడుతూ సీతక్క మంత్రి అయినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపీటీసీ భర్త మృతి

నవతెలంగాణ-పలిమెల

సూరారం మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి భర్త దేవలపల్లి దశరథం మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామానికి చెందిన దేవలపల్లి దశరథం మేస్త్రీ పని ముగించుకుని కూలి మనుషుల కోసం పంకెనకు వెళ్లి తిరిగి వస్తున్నండగా లంకలగడ్డగ్రామ వద్ద గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పోతుగళ్ళు వాగు నుండి అధికారుల నుండి ఎలాంటి అను మతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై టి మాధవ్ గౌడ్ మంగళవారం తెలిపారు.ఎస్సై వివరాల ప్రకారం.. పోతుగళ్ళు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు గుర్తించగా ట్రాక్టర్ డ్రైవర్ గమనించి పరారయ్యాడు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ మండల నూతన కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ మండల నూతన కమిటీలను మంగళవారం ఎంపిక చేసినట్లు ఎమ్మెస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన మండల కమిటీలను ప్రకటించారు. ఎమ్మెస్పీ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఇన్‌చార్జి ఇరుగు పైడి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ హాజరై మాట్లాడారు. గోవిందరావుపేట మండలం జిల్లాలో దండోరా ఉద్యమానికి పురిటి గడ్డ అని, సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. దం డోరా సామాజిక ఉద్యమాన్ని నిర్వీర్యం చేయకుండా సంఘం బలోపేతానికి పని చేస్తామన్నారు. ఎమ్మెస్పీ మండల కమిటీ అధ్యక్షుడు గజ్జల రంజిత్, పార్టీ అధికార ప్రతినిధి ఇరుగు శ్రావణ్, ఉపాధ్యక్షులుతిప్పనపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి గాకోతి సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా తోకల రాంబాబు అధికార ప్రతినిధి గోవింద్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎనుగందుల ప్రధాన కార్యదర్శిదుర్గ ప్రశాంత్, కార్యదర్శిపోలపాక రాజేష్, కోశాధికారి పడిశాల కుటుంబరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగజ్జల ప్రశాంత్, బొచ్చు అరవింద్, నద్దునూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా తేజ కుమార్

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎన్ ఎస్ యు ఐ గోవిందరావుపేట మండల అధ్యక్షునిగా పెండెం తేజ కుమార్ ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మండల శాఖ అధ్యక్షునిగా తేజ కుమారుని నియమిస్తూ నియామక పత్రాన్ని అశోక్ అందించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుగా నియామకం అయిన పెండెం తేజ కుమార్ నేతకి శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ పోరాటాలలో బాగం అయి, విద్యార్థుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను తీరుస్తారని ఆశిస్తూ, అలాగే కాంగ్రెస్ పార్టీనీ అభివృద్ధి చేసి, కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను శిరసా వహించి, కాంగ్రెస్ పార్టీని విస్తృత పరుస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రాజు, జనగాం శ్యామ్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో మంగళవారం కనుమ పండుగ సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రాములవారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సేవ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ పాల్గొన్నారు. వాల నర్సింగ రావు, కన్న సాంబయ్య దూలం శంకర్ బాపని సాంబయ్య, రవీందర్,ఆకుల రవీందర్, దామోదర్, రఘపతి, బెనికి రాజు, సింగం రాజవిరు,గాజ రమేష్,రాచకొండ కుమార్, కడారి బాబు ఎల్లంకి రమేష్, పూజారి కుమారస్వామి,భాస్కర్,గండు శ్రీధర్, కన్న రాజన్న పనికెలా వసంత పారిజాతం, తదితరులు పాల్గొన్నారు.

పైడాకుల అశోక్, దనసరి సూర్య పూజలు

నవతెలంగాణ - ములుగు



ములుగు మండల జగ్గన్నపేట గ్రామంలోని పుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, బండి శ్రీనివాస్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నూనేటి శ్యామ్ తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తస్సార్ కాలనిలో...

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రం లోని తస్సార్ కాలానిలో అయోధ్య శ్రీ రామజన్మ పూజిత అక్షింతలను మంగళవారం పంపిణీ చేశారు. కాలనీలోని శ్రీసిద్దేశ్వర శివాలయంలో మాడుగుల కృష్ణమూర్తి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళహారతులతో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు గొర్రె బాపు, గోరంట్ల శ్రీనివారు, ప్రదీప్, బెడుగ రాజు, గొర్రె హరిశంకర్, వెంకటేశ్వర్లు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

యువకుడిపై కత్తులతో దాడి



నవతెలంగాణ-పెద్దవంగర

సంక్రాంతి పండుగకు అత్తారింటికి వచ్చిన ఓ యువకుడి పై సోమవారం రాత్రి కత్తులతో దాడి జరిగింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన తుమ్మ దీపక్ రెడ్డికి ఏడేళ్ల క్రితం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన నీరటి నాగమ్మ-చంద్రయ్య కూతురు మహేశ్వరి ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు రిషిత, రిత్విక కలరు. గత కొన్నేళ్లుగా దీపక్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నారు. సంక్రాంతికి భార్య పిల్లలతో కలిసి అత్తారింటికి వచ్చారు. తన సోదరి మానస కూడా అదే గ్రామానికి చెందిన డొనాల రత్నాకర్ రెడ్డికి వివాహం చేశారు. సోమవారం రాత్రి సోదరి ఇంట్లో భోజనం చేసి అత్తారింటికి వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన సాకి యాకయ్య, అతని కుమారులు సాకి సాయికుమార్, సాకి మహేష్, తమ్ముడు సాకి రాములు కలిసి పాత వ్యక్తిగత కక్షలతో కత్తులతో దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలతో తప్పించుకుని అత్తారింటికి సమీపంలో రక్తస్రావంతో పడిపోయిన దీపక్ రెడ్డిని చూసి, వెంటనే కుటుంబీకులు చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ రహదారిపై క్షుద్ర పూజలు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలంతో పాటు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. సంక్రాంతి పండుగ ముందు ఆదివారం రావడంతో మరిపెడ నుండి సూర్యాపేట వైపు వెళ్లే జాతీయ రహదారిపైన వై జంక్షన్‌లో భారీ స్థాయిలో నిమ్మకాయలు కొబ్బరికాయలు పసుపు కుంకుమలు క్షుద్ర పూజకు ఉపయోగించే వస్తువులు వేశారు. ఆ దారి వెంట వెళ్లేవాళ్లు తీవ్ర భయాం దోళనకు గురయ్యారు. అంతేగాక మండలంలో చిల్లంచర్ల, రాంపురం, నిలుకుర్తి, ఆనేపురం, గిరిపురం, తాళ్ల ఊకల్, తానంచర్ల, బురహాన్ పురం, డిఎస్ఆర్ జండాల్ తండా, గాలివారిగూడెం, తదితర గ్రామాలలో శుక్రవారం ఆదివారం రాత్రి వేళల్లో కొంత మంది దొంగ బాబాలు, అంత్రాలు, మంత్రాలు, చేతబడి పేరుతో పసుపు కుంకుమ నిమ్మకాయలు, కొత్త గుడ్డలు, కొబ్బరికాయ, నాటు కోళ్లు సంచులలో పెట్టి రోడ్లపై బాగు చేస్తున్నట్లు పలు గ్రామాలలో మూడు దారులు కలిసి ఉన్న చోట అనునిత్యం ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి కార్యకలాపాలకు పడే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఘనంగా రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల



ఆపదలో ఉండి అనారోగ్యం పాలై రక్తం అవసరం ఉన్న దాతలకు రక్తాన్ని అందిస్తూ రోగుల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తున్న రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ నాల్గవ వార్షికోత్సవ వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ చింత కొండల్ రావు, కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణ మాట్లాడుతూ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీలో సహ ఇప్పటి వరకు 540 మంది రోగులకు క్లబ్ సభ్యుల ద్వారా రక్త దానం అందించమని తెలిపారు. క్లబ్ సభ్యులు, రక్తదానం చేసే దాతల సహకారంతో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఉస్మానియా హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ నిమిత్తం సరోజ అనే రోగికి రక్తం అవసరం కాగా నాల్గవ వార్షికోత్సవం రోజున రక్తదానం చేసిన క్లబ్ సభ్యులు వంగూరి ప్రశాంత్, బొప్పిలకు బ్లడ్ డోనర్స్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, ఉపసర్పంచ్ కె.మహేశ్వరావు, బి.నాగేశ్వరరావు, వై.రాజశేఖర్, టి.శ్రీనివాస్,మహేష్, లోకేష్, డోనర్స్ కమిటీ సభ్యులు కె.నరేష్, డప్పు శ్రీను, వి.మహేష్, కె.రాంబాబు, వి.రణధీర్, యం.సాయి, బి.రాజేష్, యం.నాగమణి, సిహెచ్ మౌనిక, యం.అఖిల తదితరులు పాల్గొన్నారు.

సంకపల్లి యాకూబ్ రెడ్డి మృతదేహానికి ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం


మండలంలోని కొత్త ఇర్సులాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంకపల్లి యాకుబ్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌తో మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శి ములకూరి వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కేస నిరంజన్, వార్డుమెంబర్ తగిరి సత్తిరెడ్డి, రాసమల్ల నాగేశ్వర్ రావు, వెంకటపతి, మధుకర్ రాజు, భూక్యా రవి, నందగిరి భద్రయ్య, ముజుబ్, సూరం సుధాకర్ రెడ్డి, పగిడిపల్లి కృష్ణ, సిలివేరు సత్యనారాయణ, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రంలోని కాకతీయనగర్ నివాసి ముత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(టీచర్) ఈ నెల 13న బ్రెయిన్ స్ట్రోక్‌తో చనిపోయారు. మంగళవారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించి చిత్ర పటానికి నివాళులర్పించారు.

సాగు జలాలకు సహకారం

నవతెలంగాణ-మరిపెడ



సాగు జలాలకు ఓ వ్యక్తి సహకారం అందించి మానవత్వం చాటుకున్నాడు. కథనం ప్రకారం.. మరిపెడ మండలం దంటకుంట్లతండ గ్రామ పంచాయతీ పరిధిలోని వాయిలకుంట (చెరువు)కు కాల్వ లేక ఎస్సారెస్పీ సాగు జలాలు రావడంలేదు. దీంతో చెరువులోని జలం అడుగంటుకొని పోయి దాని పారకం కింద ఉన్న రైతులు సాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో రైతుల విజ్ఞప్తి మేరకు అదే గ్రామానికి చెందిన రైతు భూక్య వెంకన్న ముందుకు వచ్చాడు. తన సొంత డబ్బులు వెచ్చించి ఎస్సారెస్పీ కాల్వ నుంచి వాయిలకుంట చెరువుకు సాగు జలాలు సరఫరా అయ్యేల ఓ చిన్న సబ్ కాల్వను తొవ్వించాడు. కాల్వ వెలుతున్న స్థల రైతులతో మాట్లాడి వారిని బుజ్జగించి ఎస్సారెస్పీ జలాలు చెరువు వెళ్లాల కాల్వ నిర్మించారు. రైతులతో కలిసి మంగళవారం కల్వను వెంకన్న ప్రారంభించారు. మూడు నాలుగు రోజుల్లో చెరువు నిండుకుంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందుకు సహకరించిన భూక్య వెంకన్నను పలువురు రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోతు పాండు, భూక్య ప్రవీణ్ నాయక్, రాందాస్, హరి, బోజ్య, బాదావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మచ్చర్ల గ్రామ శివారు అడివి ప్రాంతంలోని దేవుని గుట్టపై శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం జరిగింది. మూడు రోజులుగా నిర్వహిస్తున్న మల్లికార్జున జాతరలో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణోత్సవం జరిగింది. ఈనెల 14 నుండి ఉత్సవాలను ప్రారంభించారు. మల్లికార్జున స్వామి దేవాలయానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది భక్తులు తరలి రావడంతో ఆలయం ప్రాంగణమంతా భక్త జనంతో కిక్కిరిసింది. మూడు రోజులుగా భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లలో ఆలయ కమిటీ నిర్వాహకులు కాడబోయిన నర్సయ్య (పెద్ద గొల్ల) ఆవుల రాములు (సారగొల్ల) ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నైవేద్యములను బోనాలను సమర్పించారు.

జాతరకు మౌళిక సదుపాయాలు కల్పిస్తా : ఎమ్మెల్యే మురళి నాయక్

శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిలు మల్లికార్జున స్వామినీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ ప్రకారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మురళి నాయక్ గత చరిత్ర గల శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు కావలసిన విద్యుత్తు, తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు చిట్ల వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, నరేష్ రెడ్డి, పూజారి శంకర్, యూత్ అధ్యక్షులు బొల్లి కొండ మధు పాల్గొన్నారు.



లారీ,మోటార్ సైకిల్ ఢీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కేసముద్రం విలేజ్ కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో లారీ, మోటార్ సైకిల్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై వంశీధర్ సంఘటనా స్థలాన్ని చేరుకొని గాయపడ్డ వ్యక్తి వరంగల్ రామన్నపేటకు చెందిన బాలరాజు (56) గుర్తించి తీవ్రంగా గాయపడ్డ బాలరాజును వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించబడుతుందని ఎంపీడీవో కే.దన్‌సింగ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరిపెడ మండలం సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. కావున గౌరవ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ మున్నూరు కాపు పరపతి సంఘం నూతన కమిటీని మంగళవారం పాటిమీద దేవాలయ ప్రాంగణంలో డివిజన్ అధ్యక్షుడు జలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా మూల శేఖర్, కోశాధికారిగా సలుగు నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆకుల పుల్లయ్య, మార్గం సంపత్, పుప్పాల సంపత్, జలకం శివ, మారిపెళ్లి గోపి, సుకన్య, ఏం.భాస్కర్, జలకం నవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు శివకుమార్, సునీల్, శేషగిరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-గార్ల

మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం అని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఐద్వా, డివైఎఫ్ఐ అధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై ఎన్ జీనత్ కుమార్ ప్రారంభించారు. పోటీల్లో ప్రథమ బహుమతి టి.సంధ్యకు, ద్వీతీయ బహుమతి ఎండి.నస్రీన్ బేగం, తృతీయ బహుమతి వి.సంధ్య రాణి, నాల్గవ బహుమతి కె.ఆలివేలుకు అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళ, యువతులకు కన్సోలెషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలకు స్వర్ణలత, కళ్యాణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.మహేశ్వర రావు,హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, ఐద్వా మండలాధ్యక్షురాలు మల్లెల నాగమణి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, బి.నాగేశ్వరరావు, టి.శ్రీనివాస్, యాకూబ్ పాష, లోకేష్, మహేష్, ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్.మౌనిక, బి.రాజేష్, లక్ష్మీ, నాగమణి, సుజాత, పవన్, మాజీ నాయకులు అలవాల రామకృష్ణ, టి.కోండల్ రావు, టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ఎంపిటీసి, బిజెపి మహిళ జిల్లా నాయకురాలు గుండెబోయిన నాగమణి అధ్వర్యంలో సోమవారం ముగ్గులు, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గండు శ్రీనివాస్ గౌడ్, కబ్బాకుల రమేష్, మోకాళ్ళ శ్రీను దొర, వీరాస్వామి, నగేష్, జె.రమేష్, వినోద్, సంతోష్, నవీన్, దుర్గారావు పాల్గొన్నారు.

మరిపెడ : సంస్కృతి సాంప్రదాయాలతోపాటు గ్రామీణ కళలను కాపాడుకోవాలని సామాజిక ఉద్యమకారులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామ పెద్ద ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ఆర్థిక సహకారాన్ని అందించారు. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి జినక సౌజన్య, ద్వితీయ బహుమతి జినక సంధ్య, తృతీయ బహుమతి ఆడేపు మల్లేశ్వరి గెలుపొందారు. జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి జినక శ్రీ వర్షిని, ద్వితీయ బహుమతి ఎన్.అశ్విని, తృతీయ బహుమతి బి.అమ్ములు గెలుపొందారు. సీనియర్‌కు 1000 రూపాయలు, జూనియర్‌లో ఒక్కరికి 500 రూపాయలు కలపాక అనిల్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో తీగల లలిత, దూరు సుజాత, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఉపేందర్, ఉదయ్, ఉపేందర్, దిలీప్, మధు, స్టాలిన్, రాజు, చింటూ, చరణ్, గణేష్, తది తరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : నూతన సంవత్సరంలో మొదటి పండుగగా సంక్రాంతి పండుగ సందర్భంగా వేడుకలలో మండలంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని చెడు వీడి మంచి జరగాలని ప్రజలు అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్, ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం కొట్టం రాధ, మహేందర్ రెడ్డి పిఎస్‌సిఎస్ డైరెక్టర్ అన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో సోమవారం ముగ్గుల పోటీ, మంగళవారం కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రథమ బహుమతి 3016, ద్వితీయ బహుమతి 2016, తృతీయ బహుమతి1016, కైట్ ఫెస్టివల్ పోటీలలో గెలుపొందిన వారికి జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి 1016, సబ్ జూనియర్ విభాగంలో 1016, సీనియర్ విభాగంలో1016 రూపాయలు గెలుపొందిన వారికి కొట్టం రాధా మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, గండు అజయ్, నాగెల్లి సుధీర్, ఎండి ఖలీల్, ఎండి అమీర్, పొన్నం కవిత, శ్రీరామ్ చందర్, గంజి అశోక్, హస్మత్, రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుండే మహిళలు, యువతులు రంగురంగు ముగ్గులు వేసి, భోగి మంటలు నిర్వహించారు. అలాగే చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. పలు గ్రామాల్లో క్రీడా, ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. వడ్డెకొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో పోటీల్లో గెలుపొందిన వారికి ఎస్సై రాజుతో కలిసి ప్రత్యేక బహుమతులు అందజేశారు.